వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 7,ఏప్రిల్ 2025 | 16 పేజీలు



## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



8లో..

2లో..





# కమనీయం ..రమణీయం..
# రాములవారి కళ్యాణం

- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం
- రామ నామంతో మారుమోగిన రామాలయం
- కల్యాణం చూడటానికి తరలివచ్చిన భక్తజనం



ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప): శ్రీరామనవమిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా సీతారామచంద్ర స్వామివారి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆదివారం ఉదయం నుంచి గ్రామాల్లో పండుగ వాతావరణం నడుమ పలు ఆలయాల్లో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని పండితులు శాస్త్రోతంగా వేదమంత్రోచ్చరణల నడుమ జరిపించారు. దీంతో భక్తులు ఆలయాలకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కల్యాణ మహోత్సవం పలు ఆలయాల్లో మజ్జిగ, చల్లటి మంచినీరు, వివిధ ప్రసాదాల వితరణ, అన్నదానాలు చేశారు.




16 లో..

## యాబై వేలు కొట్టు...
# ఇంటి నెంబర్ పట్టు..

నేనే రాజు, నేనే మంత్రి అధికారులతో ఏ సంబంధం లేదు

ఏ ఉన్నతాధికారితో కుమ్మక్కు..?

లబోదిబోమంటున్న బాధితులు



నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త
నేనే రాజు, నేనే మంత్రి ఏ అధికారిని కలువాల్సిన అవసరం లేదు. నాకు 50వేల రూపాయలు కొట్టండి ఇంటి నెంబర్ పట్టండి అని ఓ నాయకుడు సుమారు 12మంది వ్యక్తుల వద్ద ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున వసూలు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటన మండలంలోని శనిగరం గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, విశ్వసనీయుల కథనం ప్రకారం శనిగరం గ్రామశివారు..




3లో..

## ఆన్ లైన్ క్రికెట్
# బెట్టింగ్ బుకీ అరెస్ట్..

నిందితుల నుండి నగదు సమాచారం సేకరణ..

హన్మకొండ ఎసిపి కె. దేవేందర్ రెడ్డి

వరంగల్ క్రైం ఏప్రిల్ 6 ప్రభాతవార్త: హన్మకొండ పోలీసులు అరెస్టు చేసిన ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఏజెంట్స్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ బుకీ నిందితున్న అరెస్టు చేశారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వివరాలు ఆదివారం హన్మకొండ ఎసిపి కె. దేవేందర్ రెడ్డి వెల్లడించారు. గతంలో క్రికెట్ బెట్టింగ్ ఎజెంట్స్ హైదరాబాద్ కు చెందిన చింతపండు కృష్ణ, హన్మకొండ కు చెందిన ప్లేయర్స్ పులి ఓంకార్, పల్లపు సురేష్ లను అదుపులోకి తీసుకుని1,58,000 నగదు సెల్ ఫోన్స్ స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేసారు.

## ఉస్మానియా , ధ్రువతార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయండి

### పి డి ఎస్ యు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరన

*ఏప్రిల్ 6, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :*

ఆదివారం కాకతీయ యూనివర్సిటీ , మొదటి గేటు ముందు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఆధ్వర్యంలోఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వ వర్ధంతి సందర్బంగా ఏప్రిల్



10నుండి ఏప్రిల్ 14కు తేదీ వరకు నిర్వహించే సభలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి పోరాడిన విప్లవ , విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యా యాలను లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడు అన్నారు. సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని, అమరత్వాన్ని స్మరించుకుంటూ, జరుగు వర్ధంతి సభలను జయప్రదం చేయాలని ఆయన విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు ఉడుత గణేష్, రాజేష్, అనిల్ నాయకులు సాయితేజ, పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ డబ్బాలు సెంటర్లో అత్యంత వైభవంగా సీతారాముల కళ్యాణం

*ఏప్రిల్ 6. ప్రభాతవార్త హనుమకొండ*

హనుమ టౌన్ శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం హన్మకొండ 54 వ డివిజన్ హనుమాన్ నగర్ డబ్బాలు సెంటర్ లోని ఆంజనేయ స్వామి దేవలయంలో జరిగిన నిమి వంశోద్దవులు, మిథిలా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు గారి పుత్రి యగు ఛి.ల.సా సీతమాహలక్షి మ్మ



– రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు గారి జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జక్కుల రజిత శ్రీనివాస్, పోతుల శ్రీమాన్, జిల్లా నాయకులు గుంటి స్వప్న వరుణ్ గౌడ్, నిఖిల్, గాండ్ల స్రవంతి, కోడెపాక గణేష్, బోనగాని యాదగిరి గౌడ్, కేబుల్ టివి సతీష్ బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె రాహుల్ రెడ్డి, గుత్తికొండ సురేందర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### పార్టీ జెండా ఎగురవేసి సంబరాలు.

*శాయంపేట, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)*

శాయంపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ 45 వ ఆవిర్భావ దినోత్సవం ఆ పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ ,సాంప్రదాయాన్ని పరిరక్షి స్తూనే దేశభక్తి భారతజాతి గౌరవాన్ని సామాజిక న్యాయం చేస్తూ భారతీయ ఉత్పత్తులను స్థానిక ఆర్థిక వ్యవస్థకు మద్దతునిస్తూ ఆర్థిక స్వాతంత్రాన్ని ప్రోత్సహిస్తూనే ఈ దేశంలో అట్టడుగున ఉన్న నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా ప్రజల పక్షాన దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడు పర్యాయాలు బిజెపి పార్టీ నేటికీ పనిచేస్తుందని వెల్లడించారు. 1980 ఏప్రిల్ 6 భారతదేశం అన్ని వర్గాలకు మేలు చేయాలన్న సంకల్పంతో



దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధే లక్ష్యంగానే బిజెపి పార్టీ ఆవిర్భవ దినోత్సవించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటి కొండ రవికిరణ్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ రాయరాకుల మొగిలి,కానుగుల నాగరాజు, ఉప్పు రాజు,లడె శివ, బాసాని నవీన్, కడారి చంద్రమోళి, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, పున్నం సాంబయ్య, కొంగరి సుధాకర్, మేకల సుమన్, కోమటి రాజశేఖర్, ఎర్ర తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## హసన్ పర్తి లో ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

*హసన్ పర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త.*

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలను హసన్ పర్తి మండలం కేంద్రంలో వివిధ ఆలయాల వద్ద ఘనంగా నిర్వహించుకున్నారు. ముఖ్యంగా ఆర్టిసి కాలనీలో గల రామాలయంలో శ్రీరామ సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు పి ఆర్ రెడ్డి పర్యవేక్షణలో,పురోహితులు వెంకట్ రంగనాథ్ మంత్రోచ్చరణల మధ్య పెద్ద ఎత్తున రాములోరి కళ్యాణాన్ని కనుల పండుగగా నిర్వహించారు. ఉదయం 11: 30 నిమిషాలకు సీతమ్మ



తల్లిని రాములోరి తరుపువారు ఎదుర్కోవడంతో మొదలైన కళ్యాణ్ ఉత్సవం రెండు గంటల పాటు వైభవితంగా జరుపుకొని, స్వామి వారు సీతమ్మ మెడలో తాళి కట్టడంతో ముగించారు. డివిజన్ లోని ప్రజలు పెద్ద ఎత్తున కళ్యాణానికి హాజరై ఆ వేడుకను కళ్ళారా వీక్షి ంచారు. అనంతరం కాలనీకి చెందిన ట్రస్టు సభ్యుడు దండ లింగారెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ప్రసాదాలను సేవించి భక్తులు స్వామి వారికి కట్నాలు రాసి తమ భక్తిని చాటుకున్నారు. అదేవిధంగా వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో జరిగిన కళ్యాణోత్సవంలో పురోహితులు సంపత్, పార్థసారదాచార్యులు కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణంలో భాజపా జిల్లా మాజీ అధ్యక్షురాలు రావు పద్మ, ప్రస్తుత అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, గుండు ప్రభాకర్ స్థానిక కార్పొరేటర్ శివకుమార్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, సురేందర్ రెడ్డి, గౌరిశెట్టి కృష్ణమూర్తి, వెంకటస్వామి, పిట్టల కుమారస్వామి, పెద్దమ్మ నరసింహా రాములు పాల్గొని స్వామివారి కల్యాణం పాల్గొన్నారు. ఆలయ సమీపంలో విశ్వక్సేన సేవా సమితి సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత మార్కెట్ సమీపంలో గల శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఆలయ నిర్వాహకులు కందుకూరి చంద్రమోహన్ ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని మడిపల్లె, జయగిరి, సిద్దాపురం, భీమారం లలో సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు.



# రమణీయం.. రాములోరి కల్యాణం

మొదటిపేజీ తరువాయి

వేదపండితుల మంత్రోచ్ఛారణలు.. మంగళ వాయిద్యాలు.. ముత్యాల తలంబ్రాలు.. వెలువెత్తిన భక్తి పారవశ్యం.. వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య జగదభిరాముడు పెళ్లి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరామ నవమి సందర్భంగా వెంకటాపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ నరెడ్ల భాస్కర్ ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ సీతారాముల కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివార్లకు పట్టు వస్త్రాలను పోశాల వీరమల్లు, ల్యాగల సాంబయ్య, తలంబ్రాలను పంబిడి ప్రభాకర్, మంగళసూత్రంను ఆలయ కమిటీలు సమర్పించారు. పలు రకాలు పుష్పాలతో సీతమ్మను, శ్రీరామ చంద్రుడిని అందంగా అలంకరించారు. కల్యాణ వేదికపై వేద పండితులు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. సీతారాముల కల్యాణం తిలకించడానికి వచ్చిన భక్తులు కోదండరాముడి పెళ్లి వేడుకలు కల్లారా చూసి తరించారు. కాగా, సీతారాముల కల్యాణోత్సవానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎస్పై జక్కుల సతీష్ దంపతులు హాజరై కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. సాయంత్రం శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామివారి విగ్రహాలను ఘనంగా ఊరేగించారు. వీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద నుంచి ట్రాక్టర్‌లో ఉంచి ఊరేగింపుగా మందిరానికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు, పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశ సంపదను గుత్తా కోటీశ్వరులకు దోచిపెడుతున్న కేంద్ర ప్రభుత్వం

*హసన్ పర్తి, ఏప్రిల్ 07, ప్రభాతవార్త.*

దేశంలో శ్రామిక వర్గం సంపదను సృష్టిస్తూ ఉంటే ఆ సంపదను గుత్తా కోటీశ్వరులకు దోచిపెడుతుంద ని నేదునూరి జ్యోతి కేంద్ర ప్రభుత్వం పై ధ్వజమెత్తినారు. నవరత్నాలుగా పిలువబడే ప్రభుత్వ రంగ సంస్థలను ఓడ రేవులు, విమానాశ్రయాలు, బొగ్గు గనులు, జాతీయ జాతీయ రహదారులు, రైల్వేలు, బిఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరిస్తూ, ఆదానీ, అంబానీ, నిరత్ మోడీ లాంటి వ్యక్తులకు కారు చౌకగా కట్టబెట్టడాన్ని ప్రజాస్వామిక వాదులు, పౌర సమాజం వ్యతిరేకించాలని నేదునూరి జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం రోజున జక్కుల సాంబరాజు అధ్యక్షతన జరిగిన హసన్ పర్తి మండలం మడిపల్లి గ్రామంలో గ్రామ శాఖ మహాసభ సమావేశమునకు ముఖ్యఅతిథిగా నేదునూరి జ్యోతి హాజరై మాట్లాడారు. 75 సంవత్సరాలుగా కష్టజీవులు, కార్మికులు, సేవా రంగంలో, ఉత్పత్తి రంగంలో, నిరంతరం శ్రమించి దేశ సంపదను సృష్టిస్తే, మోడీ ప్రభుత్వం జాతీయ వాదం పేరుతో వికసిత్ భారత్ నినాదం ఎత్తుకొని దేశ సంపదను లూటీ చేస్తున్నాడని ధ్వజమెత్తారు. విదేశీ బ్యాంకుల్లో ఉన్న సంపదను వెలికి తీసి, ప్రతి ఒక్కరి బ్యాంకు ఖాతాలో 15 లక్షలు వేస్తానని, ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఇస్తానని ప్రజల్ని మోసం చేసినదని పేర్కొన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ ఈ డి, సిబిఐల తో ప్రతిపక్ష పార్టీల పై అక్రమ కేసులు పెడుతున్నారని విప్లవకారులపై మేధావులపై అర్బన్ నక్సలైట్ల పేరుతో జై లలో నిర్బంధించడం కగార్ (అన్నెత)ఆపరేషన్ పేరుతో ఎన్ కౌంటర్లు చేయడం, చట్ట వ్యతిరేక చర్యలను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు తొలుత మోతే లింగారెడ్డి బి కే ఎం యు జాతీయ నాయకులు జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ఢిల్లీ సరిహద్దులలో లక్షలాది మంది రైతులు కుటుంబాలతో మద్దతు ధర కల్పించాలని ప్రజాస్వామిక పద్ధతిలో ఉద్యమిస్తూ ఉంటే సైన్యాన్ని మొహరించి పోలీస్ చర్యలను చేపడుతూ రైతు ఉద్యమాన్ని అణిచివేయడం తీవ్రంగా ఖండించారు వెంటనే రైతుకు మద్దతు ధర కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నేదునూరి రాజమోళి ఆల్ ఇండియా ప్రోగ్రెస్ ఫోరం రాష్ట్ర సమితి సభ్యులు మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలను పోలీసు క్యాంపులు గా మార్చడానికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య ఉద్యమం ప్రకటించడం తప్పదన్నారు విశ్వవిద్యాలయాలను కాషాయీకరణ ప్రైవేటీకరణ చేయటానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టే చర్యలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. దొమ్మాటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రైట్ ఆఫ్ లోన్స్ పేరుతో బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న పారిశ్రామికవేత్తలకు 16 .36 లక్షల కోట్ల రూపాయలను రద్దు చేయడానికి తీవ్రంగా వ్యతిరేకించాలని తెలిపారు. పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు సంపదలో మూడు శాతం మాత్రమే అని పేర్కొన్నారు. మెట్టు శ్యాంసుందర్ రెడ్డి హసన్ పర్తి మండల కార్యదర్శి మాట్లాడుతూ ఏప్రిల్ 29న హసన్ పర్తి మండల కేంద్రంలో మండల మహాసభ జరుగుతుందని, మే 26, 27 తేదీలలో జిల్లా మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నమనీ మహాసభల విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మడిపల్లి సిపిఐ గ్రామ శాఖ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగినది. కార్యదర్శిగా జక్కుల సాంబరాజు సహాయ కార్యదర్శిగా సుధాకర్ సాంబరాజు సమ్మయ్య చెలుపురి రాములు ను ఎన్నుకోవడం జరిగినది.

## నీలోజిపల్లిలో ఘనంగా సీతారాముల కళ్యాణం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

బోయినిపల్లి మండలం నీలోజిపల్లి గ్రామంలో సీతారామ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఘనంగా కళ్యాణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పట్టు వస్త్రాలను ఊరడి మోహన్, గుండా తిరుపతి గౌడ్ సమర్పించగా కళ్యాణం అత్యంత కమనీయం... రమణీయంగా జరిగింది. అనంతరం సాయంత్రం వేళ పెద్ద ఎత్తున సీతారాముల ఊరేగింపు నిర్వహించగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## డిగ్రీకళాశాల తొలి ప్రిన్సిపాల్ కాసం అంజయ్య మృతి - పలువురి సంతాపం

**జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :**

గామ చార్టర్ కార్యదర్శి, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ కాసం అంజయ్య (82) ఆదివారం ఉదయం మృతి చెందారు. కొద్ది రోజులుగా అస్వస్థతకు గురైన వీరు హైదరాబాద్ లో ప్రయివేట్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. జనగామ గీతానగర్‌లో నివాసానికి ఆయన పార్థివదేహాన్ని తీసుకువచ్చారు. 1943 ఫిబ్రవరి, 3న జన్మించిన అంజయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయం ద్వారా వాణిజ్య శాస్త్రంలో పట్టభద్రులయ్యారు. 1966లో అసిస్టెంట్ లెక్చరర్ గా వరంగల్ చందా కాంతయ్య మెమోరియల్ కళాశాలలో అధ్యాపక వృత్తి నారంభించి, కళాశాల ప్రిన్సిపాల్‌గా ఎదిగారు. అనంతర కాలంలో జనగాంలో ఏ బి వి డిగ్రీ కళాశాల ప్రారంభ కాలంలో జన్మభూమి మమకారంతో కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టి దాని ఉన్నతికి 2001లో పదవీ విరమణ చేసే వరకూ ఎనలేని సేవలు చేశారు. అదేవిధంగా లయన్స్ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ 1976 లో జనగామ లో స్థాపన జరిగిన సమయంలో లయన్స్ క్లబ్ జనగామ వ్యవస్థపాక కార్యదర్శిగా ప్రస్థానం ప్రారంభించి అనేక బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించి 1989 లో జిల్లా గవర్నర్ పదవి నదిస్టించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో లయనిజం వ్యాప్తికి శ్రీకారం చుట్టిన అంజయ్య మార్గదర్శనంలో అనేక క్లబ్ లు విస్తరించారు. హిందీ ప్రేమి మండలి అధ్యక్షునిగా అవోపా సంస్థ అధ్యక్షునిగా ఆయా సంస్థల్లోనూ విశేష రీతిలో పని చేసి ఆవోపా సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికై సంస్థ అభివృద్ధికి కృషి చేశారు. జనగామ పట్టణ ప్రముఖునిగా అన్ని వర్గాలతో మమేకమై ఉండే అంజయ్య మృతి తీరని లోటు అని పట్టణ ప్రముఖులు పలువురు విచారం వ్యక్తం చేశారు. అంజయ్య అంతిమ యాత్ర బయలుదేరి నెహ్రూపార్క్ వద్ద గల లయన్స్ హిందూ స్మశాన వాటికలో అంత్య క్రియలు నిర్వహించారు. వృత్తి గా విద్యారంగంలో, ప్రవృతిగా లయన్స్ సంస్థ వేదికగా సేవా రంగంలో విశేషరీతిలో కృషి చేసిన అంజయ్య సేవా నిరతి, కార్యదక్షతలను గుర్తు చేస్తూ విద్యారంగ ప్రముఖులు, లయన్స్, అవోపా సంస్థల ప్రముఖులు నివాళులర్పించారు.

## మజ్జిక ప్యాకెట్స్ పంపిణీ

**హసన్ పర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

.కిట్స్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ సమక్షంలో శ్రీరామనవమి సందర్భంగా హసన్ పర్తి



వెంకటేశ్వరా స్వామి ఆలయం దగ్గర, ఆర్ టి సి కాలనీ రామాలయం దగ్గర,భక్తులకు మజ్జిగ పాకెట్స్ పంపిని చేయడం జరిగింది ముఖ్య అతిథి గా డిస్ట్రిక్ట్ 303 వాకర్స్ గవర్నర్ కూరాకుల భారతి పాల్గొనడం జరిగింది. సందర్భంగా ఆమె మాట్లాడతూ కిట్స్ వాకర్స్ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నారని కిట్స్ వాకర్స్ డిస్ట్రిక్ట్ లోనే ముందజలో ఉన్నారని వీరికి డిస్ట్రిక్ట్ సపోర్ట్ ఎప్పటికి ఉంటుంది,ఇంకా అనేక కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ నాగమళ్ళ సుధీర్ నీ అభినందించారు. ఈ కార్యక్రమం లో డూప్యూటీ గవర్నర్ పాపిశెట్టి శ్రీధర్. పి ఆర్ ఓ ఉపేందర్. కోశాధికారి గూడూరు లక్ష్మినారాయణ. సలహాదారు బోడ యుగేందర్. చెన్నూరి సత్యనారాయణ. మేకల ప్రకాష్ ఇంకా సభ్యులు పాల్గొనడం జరిగింది

## సీతారామ కళ్యాణం లో పాల్గొన్న జిల్లా రైస్ మిల్లర్స్ అధ్యక్షులు...

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త**

ఆదివారం శ్రీరామనవమి పండుగ పురస్కరించుకుని వరంగల్ హంటర్ రోడ్ లోని వరంగల్ జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ ఆవరణలో ఉన్న సీతారామస్వామి ఆలయంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా జరిగాయి.. సీతారామ కళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు జిల్లా రైస్ మిల్లర్ అధ్యక్షులు పెద్ది ప్రవీణ్ అనిత దంపతులు తీసుకువచ్చారు.. సీతారాముల కల్యాణానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.




## అంగరంగ వైభవంగా రాములవారి కళ్యాణమహోత్సవం

**సంగెం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త**

సృష్టలో ప్రతిసృష్టికి లయకారులైన త్రిమూర్తులైనటువంటి దైవ స్వరూపులు ఇందులో ఒకరైన పురుషోత్తముడైనటువంటి మహావిష్ణువు దశవతారయుగ రూపాంతకుడైన ఈ విష్ణుస్వరూపుడు లోకకళ్యాణం కోసం దాదాపు 7114 సంవత్సరాల క్రితం అనగా ప్రేతయుగంలో శ్రీరాముడి అవతారంలో నేటి ఆసియాఖండంలోని భరతగడ్డపై అయోద్య మహారాజైన దశరథ మహరాజుల దంపతులకు వసంత రుతువు చైత్రశుద్ధనవమి గురువారం మధ్యాహ్నాం 12గంటల సమయంలో పునర్వసు నక్షత్రం కర్కాటక లగ్నముందు అభిజిత్‌ముహూర్తంలో జన్మించాడని శ్రీరాముడి సీతామహాలక్ష్మి ఇదేరుతువులో ఇదే నక్షత్రం అభిజిత్ నక్షత్రంలోనే వివాహం జరిగిందని ఇదే ముహూర్తాల్లోని శ్రీరాముడు అరణ్యవాసం చేశాడని



పురాణల ద్వార తెలుస్తుంది. ఇదే రోజు శ్రీరాముడి జన్మదినం రోజే అంగరంగ వైభవంగా జరిగిన రాములవారి కళ్యాణం కావడంతో యావత్ భారత్ హిందూసమాజం శ్రీరామజన్మదిన వేడుకలు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నాటి ప్రేత్రయుగం నుండి నేటి కలియుగం వరకు జరుపుకోవడం భారతదేశ అది హిందు సమాజానికి దక్కిన పుణ్యఫలమని చెప్పుకోవచ్చు ఈ నేపథ్యంలోనే అయోద్య(డిల్లి) నుండి మొదలుకొని యావత్ దేశ మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఆదివారం నవమి రోజున సీతారాముల కళ్యాణ మహోత్సవం వరంగల్ ఉమ్మడి జిల్లాలతో పాటు పరకాల నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలో, గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం వేదబ్రాహ్మణోత్తములచే వేయికండ్లు చాలవు అన్నట్లుగా కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వమించారు. ఈ కళ్యాణాన్ని భక్తులు ఆనందోత్సవంగా వీక్షించారు. రాములవారి కళ్యాణ మహోత్సవంలో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పాల్గొని సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించి ఆ స్వామివారి ఆశిస్సులు పొందారు. అదేవిధంగా పరకాల నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దంపతులు తమ నివాసంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఇదిలా ఉంటే గీసుగొండ, సంగెం మండల కేంద్రాలతో పాటు ఆయా మండల గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. సంగెం మండలంలోని మండల కేంద్రంతో పాటు తీగరాజుపల్లి, గవిచర్ల, కుంటపల్లి, మొండ్రాయి, చింతలపల్లి, రామచంద్రాపురం, ఎలుగూరురంగంపేట ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా వేదబ్రాహ్మణోత్తములచే నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణ వమోత్స వవానికి ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు, రాజకీయ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు సొసైటి డైరెక్టర్లు, కళ్యాణ మహోత్సవంలో పాల్గొని వీక్షించారు. అనంతరం సీతదేవిని రాములవారిని పల్లకిలో కూర్చోపెట్టుకొని తీగరాజుపల్లిలో భక్తులు మోస్తూ బాజాభ జంత్రీలతో కోలాట నృత్యాలతో గ్రామ వీదుల్లో ఊరేగింపు గావించారు. ఇదేవిధంగా ఆయా గ్రామాల్లో సీతారాముల వారిని ఘనంగా ఊరేగింపు గావించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వీక్షించారు.










## ఆన్ లైన్ క్రికెట్ బెట్టింగ్ బుకీ అరెస్ట్..

### నిందితుల నుండి నగదు సమాచారం సేకర..

### హన్మకొండ ఎసిపి కె. దేవేందర్ రెడ్డి

**వరంగల్ క్రైం ఏప్రిల్ 6 ప్రభాతవా**

హ్హన్మకొండ పోలీసులు అరెస్టు చేసిన ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న ఏజెంట్స్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ బుకీ నిందితున్న అరెస్టు చేశారు. ఈ అరెస్ట్ కు సంబంధించి వివరాలు ఆదివారం హన్మకొండ ఎసిపి కె. దేవేందర్ రెడ్డి వెల్లడించారు. గతంలో క్రికెట్ బెట్టింగ్ ఎజెంట్స్ హైదరాబాద్ కు చెందిన చింతపండు కృష్ణ, హన్మకొండ కు చెందిన ప్లేయర్స్ పులి ఓంకార్, పల్లపు



సురేష్ లను అదుపులోకి తీసుకుని1,58,000 నగదు సెల్ ఫోన్స్ స్వాదీనం చేసుకొని అరెస్ట్ చేసారు. విదారణలో నిందితుల ద్వారా ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ బుకీ కాకినాడ కు చెందిన గట్టం వీరమణి కుమార్ !! పండును హన్మకొండ పద్మాక్షి కాలనీ వద్ద అదుపులోకి తీసుకునన్నారు. విచారణ చేయగా రాధే ఎక్స్ఛేంజి యాప్ గురుంచి చెప్పి దీనికి సంబందించిన లింకు ద్వారా బెట్టింగ్ నడిపిస్తున్నట్లు తెలిపారు. బుకింగ్ నిందితుడు తెలిపిన వ్యక్తుల అకౌంట్స్ వివరాలు విచారణలో కోట్ల రూపాయలు చేతులు మారినట్టు తెలిసింది. ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ కు సంబంధించి ఇంకనూ విచారణ నడుస్తుందని యువత వీటి మోజులో పడి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని కేసుల పాలు కావొద్దని ఎసిపి సూచించారు. పై నెరస్థుల పట్టుకున్న హన్మకొండ ఇన్స్పెక్టర్ వై. సతీష్ సిబ్బందిని ఎసిపి అభినందిచారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతిమరో విద్యార్థినికి తీవ్ర గాయాలు.

**హసన్ పర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త.**

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి నల్లగట్టు గుట్ట సమీపంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామ కంటి ఉదయ్(18) అనే విద్యార్థి మృతి చెందినట్లు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ చేరాలు తెలిపాడు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఆర్కే 6 కాలనీ, నస్పూర్ మండలానికి చెందిన ఉదయ్ హసన్ పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామ శివారులో గల ఎస్ ఆర్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. ఆదివారం ఉదయం ఉదయ్ టీజీ 24(5372) నంబర్ గల ద్విచక్ర వాహనంపై తన స్నేహితురాలైన రామ్ శెట్టి రజిత(19) తో కలసి నగరంలోని భద్రకాళి దేవాలయమునకు బయలుదేరినారు. వీరు ఉదయం 10: 40 నిమిషాల సమయంలో నల్లగట్టుగుట్ట సమీపంలో హనుమకొండ నుంచి ఎల్కతుర్తి వైపు వెళుతున్న అశోక్ లేలాండ్ గూడ్స్ వెహికల్(గిళీ03ౙ6823) నంబర్ గల వాహనము అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఉదయ్ వాహనాన్ని ఢీకొట్టడంతో, ఉదయ్, రజితలకు తలకు, శరీర ఇతర భాగాలకు బలమైన గాయాలు కావడంతో, వారిని నగరంలోని ఎంజీఎం ఆసుపత్రికి 108 వాహనం ద్వారా తరలించారు. తలకు బలమైన గాయం కావడం వలన ఉదయ్ మృతి చెందినట్లు డాక్టర్స్ తెలిపినట్లు సిఐ తెలిపాడు. రజిత తీవ్రమైన గాయాలతో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపాడు. మృతుడు ఉదయ్ తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చేరాలు తెలిపాడు.



కాటారం వార్త

# కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

**-ముఖ్య అతిధిగా హాజరైన మంత్రి శ్రీధర్‌బాబు,**

**-కుటుంబ సమేతంగా హాజరైన శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు**

*కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని ధన్వాడ గ్రామంలో గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో శ్రీ రామనవమిని పురస్కరించుకొని ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, దివంగత నేత, ఉమ్మడి రాష్ట్ర మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు సతీమణి దుద్దిళ్ల జయశ్రీ, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీనుబాబు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముల వారి కళ్యాణాన్ని ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో తులతూగాలని, పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు వారు ప్రకటించారు. అదేవిధంగా బొప్పారం గ్రామంలో ఊర నందగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా వీక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**వేలంలో 7116 స్వామివారి కొబ్బరికాయ దక్కించుకున్న భక్తుడు**

*కాళేశ్వరం ఏప్రిల్ 6 ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం యొక్క అనుబంధ దేవాలయమైనటువంటి శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆదివారం ఆలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు, ప్రధాన అర్చకులు వేద పండితులు, సీతారాముల కళ్యాణ మహోత్స వం వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయ అధికారులు సీతారాముల స్వామివారి కొబ్బరికాయ వేలంపాట నిర్వహించగా కాళేశ్వరం గ్రామానికి చెందిన లేతకరి రాజబాబు 7116/ రూపాయలకు కొబ్బరికాయ దక్కించుకున్నారు స్వామివారి కళ్యాణం వీక్షి ంచడానికి గ్రామ ప్రజలు హనుమాన్ దీక్ష స్వాములు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వారికి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈఓ ఎస్ మహేష్, బుర్రి శ్రీనివాస్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు



## మెట్టుపల్లి లో సన్నబియ్యం పంపిణి

*కాళేశ్వరం,ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం మెట్టుపల్లి (కన్నెపల్లి )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణి లో భాగంగా ఆదివారం కన్నెపల్లి లో మాజీ సర్పంచ్ ముల్కలా శోభ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణి చేశారు. డీలర్ వెన్నపురెడ్డి వెంకటరెడ్డి, లోకుల పోచం, మాజీ వార్డు సభ్యులు మొగిలి, ఈశ్వరయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజన్న స్వాములను కలవడం నా అదృష్టం..

**-మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్**

*కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

మహారాష్ట్ర నుండి కొండగట్టు దైవక్షేత్రానికి కాలినడకన వెళ్తున్న అంజన్న స్వాములను కలవడం తనకు దక్కిన గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ పేర్కొన్నారు.ఆదివారం కాటారం మండలకేంద్రంలో మహారాష్ట్ర నుండి పాదయాత్రగా వస్తున్న అంజన్నస్వాములను కలిసి పండ్లు,వాటర్



## అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

*కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



కాటారం మడంలకేంద్రానికి చెందిన బోళ్ల వెంకటమ్మ భర్త ఉప్పలయ్య యాక్సిడెంట్‌లో మృతిచెందగా వారి పార్థీవదేహాన్ని కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం పాడే మోసి ఆంత్యక్రియిల్లో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు బాసటగా నిలిచారు. ఆంత్యక్రియల్లో గ్రామస్థులు, కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీతరాముల కళ్యాణ మహోత్సవం

*మహముత్తారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



మహముత్తారం మండలంలోని పలు ఆలయాల్లో శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతరామ కళ్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన సీత రామచంద్రస్వామిల కళ్యాణాన్ని కన్నుల పండువగా వీక్షించారు. ఈకార్యక్రమంలో మండలంలోని భక్తులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మందరగిరి వెంకటేశ్వరుని కళ్యాణం

*మహాదేవపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో కొలువైయున్న శ్రీ మందరగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామివారి కళ్యాణాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజలు, నాయకులు, అధికారులు, అనాధికారులు పాల్గొని తమపర భేదం లేకుండా స్వామివారి కళ్యాణా కార్యక్రమంలో సేవలందించారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీను బాబు పాల్గొని ఆలయ అర్చకుల దీవెనలు అందుకున్నారు. స్వామి వారి కళ్యాణం చూపరులకు కనువిందు కలిగించింది.

## ఘనంగా బిజేపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*మహముత్తారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో బీజేపీ పార్టీ ఆవిర్భవా దినోత్స వాన్ని పురస్కరించుకుని పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పుట్టినప్పటి నుండి కార్యకర్తలుగా ఉన్న కార్యకర్తలు జెండా ఆవిష్కరణ చేయించడం జరిగిందన్నారు. బీజేపీ కార్యకర్తలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు మరియు బీజేపీ పార్టీని ఆదరిస్తున్న ప్రజానీకానికి ఆవిర్భవా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు. రెండు ఎంపీ సీట్ల నుండి మొదలైన పార్టీ ప్రస్థానం ప్రస్తుతం 303 వరకు చేరుకుందని, అంటే దానికి కారణం కార్యకర్తలు పార్టీ వ్యవస్థాపకులు ఇదే స్ఫూర్తితో తెలంగాణలో కూడా రాబోయే రోజుల్లో అధికారం ఛేజిక్కించుకునే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలనీ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ అధ్యక్షురాలు కవిత, సీనియర్ నాయకులు, పిల్లమరి సంపత్, అజ్మీరా నవీన్ నాయక్, కలవచర్ల రాజు, సారయ్య, బీజేపీ నాయకులు సిల్వారాజు ఉదయ్, నరేష్, కిరణ్, నగేష్, రాజేష్, శ్రీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీ చారిత్రత్మకమైన నిర్ణయం

**-హర్షం వ్యక్తం చేస్తున్న పేద, బడుగులు**

*మహాముత్తారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*



రేషన్ దుకాణాల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సన్నబియ్యం పంపిణీ వ్యవస్థ చారిత్రత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. ఆదివారం మహముత్తారం మండలకేంద్రంలోని కొత్తముత్తారం డీలర్ షాపులో సన్న బియ్యాన్ని లబ్దిదారులకు జీసీసీ డైరెక్టర్ రాంనేని వెంకట్రాజం పంపిణీ చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో డీలర్ మాడెం లక్ష్మణ్, నాయకులు బౌతు బాపు, బీరెల్లి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్య కుటుంబానికి చేయూత

*కాటారం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని కాటారం గ్రామానికి చెందిన బొడ్డు సంజీవ్ అనే కౌలు రైతు అప్పుల బాధతో 2024 మే10న ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు రైతు స్వరాజ్య వేదిక జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ కర్ణాటకపు సమ్మయ్య తెలిపారు. కాగా ఆదివారం రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసు సోసైటీ వారు ఆర్థిక చేయూతగా రూ.40వేలను ఆర్థిక చేయూతగా అందజేసి, ఆకుటుంబానికి కుట్టు మిషన్‌తో పాటు కిరాణ షాపు పెట్టించడం జరిగిందన్నారు. కార్యక్రమానికి సమన్వయ కర్తలుగా రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర నాయకులు బి.కొండల్ రెడ్డి, ముక్క ఐలయ్య, చల్లగురుగుల సంజీవ్ తదితరులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.



## వేయి స్తంభాల గుడిలో వైభవంగా సీతారాముల కళ్యాణం

ఏప్రిల్ 6, ప్రభాతవార్త హనుమకొండ టౌన్ ;

శ్రీ రామ నవమి సందర్భంగా ఆదివారం హన్మకొండ రుద్రేశ్వర స్వామి వేయి స్థంబాల గుడిలో జరిగిన నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి



శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు గారి పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహాలక్షి ్మ - రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు గారి జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తాడిశెట్టి విద్యాసాగర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బంక సంపత్, నాయిని లక్ష్మా రెడ్డి, మాడిశెట్టి రాజ్ కుమార్, మాడిశెట్టి సతీష్, పల్లె రాహుల్ రెడ్డి, పల్లం రమేష్, ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆశీస్సులు తండా వాసులు పైన ఉండాలి.

### మాజీ సర్పంచ్ భూక్యా రమేష్

శాయంపేట, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)

అంజన్న ఆశీస్సులు " తండా " ప్రజల పైన ఉండాలని మాజీ సర్పంచ్ భూక్యా రమేష్ అన్నారు. మండలంలోని సూర్యనాయక్ తండా గ్రామంలో




ఆదివారం అంజన్న దేవాలయంలో మహా అన్నదానం కార్యక్రమంను మాలోతూ భావ్ సింగ్, సునీల్, రఘు ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, దాతల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ అజ్మీర లక్ష ్మణ్, గ్రామ శాఖ అధ్యక్షులు అజ్మీర సుమన్, లౌడ్య రవీందర్, నాగరాజు, వినోద్, రమేష్, తిరుపతి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పత్తిపాక గుడిలో వైభవంగా సీతారాముల కళ్యాణం.

శాయంపేట, ఏప్రిల్ 6,(ప్రభాతవార్త)

శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలోని సంజీవ ఆంజనేయ స్వామి గుడిలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఆదివారం గ్రామ ప్రజలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిమి వంశోద్ధవులు, మిథిలా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ జనక మహారాజు పుత్రి యగు ఛి.ల.సౌ సీతమాహాలక్షి ్మ - రఘు వంశోద్ధవులు , అయోధ్యా నగరాధిపతి శ్రీ శ్రీ శ్రీ దశరథ మహారాజు జ్యేష్ట పుత్రుడు ఛి. శ్రీ రామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవంలో రాముల వారి తరఫున చిట్టి రెడ్డి రాజిరెడ్డి కుటుంబీకులు, సీతమ్మ తల్లి తరఫున గంటా శ్యామ్ సుందర్ రెడ్డి కుటుంబికులు పాల్గొని సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ మాజీ సర్పంచ్ దుబాసి నీలాకృష్ణమూర్తి, పరకాల ఏఎంసి డైరెక్టర్ వైద్యుల వెంకటరాజు రెడ్డి, వలి హైదర్, ఆలయ అర్చకులు మహేష్ చారీ గ్రామంలోని మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## నర్సులు సేవాభావంతో వైద్య సేవలు అందించాలి

### వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం ఏప్రిల్ 6:

హంటర్ రోడ్ లోని రోహిణి ఎడ్యుకేషన్ సొసైటీ నర్సింగ్ కాలేజ్ 11వ గ్రాడ్యుయేషన డే కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డా. కడియం కావ్య మాట్లాడుతూ.. వైద్య వృత్తి మాధవసేవలంటి దన్నారు.





నర్సింగ్, సేవాభావంతో రోగులకు వైద్య సేవలు అందించాలన్నారు. ప్రపంచంలోనే డాక్టర్ వృత్తికి ప్రత్యేక గౌరవం ఉందన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వ్యక్తి ఆయుష్షు పెంచే శక్తి ఒక్క వైద్యులకు మాత్రమే ఉందని ఎంపీ తెలిపారు. విద్యార్థులు తమ వృత్తిలో ఎలా రాణించాలో ఎంపీ డా.కడియం కావ్య వివరించారు. నర్సింగ్ వృత్తిలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎంపీ సూచించారు. అనంతరం నర్సింగ్ పూర్తిచేసిన 46 మంది విద్యార్థులకు ఎంపీ పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రోహిణి నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ చైతన్య ప్రశాంత్, కరస్పాండెంట్ !! సెక్రటరీ క్రాంతి రావు, హాస్పిటల్ చైర్మన్ బుచ్చిరెడ్డి, సూపరెండెంట్ సుధాకర్ రెడ్డి, కాలేజీ డైరెక్టర్ రామ్ రెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కే. ఎస్ బోస్, మరియు మాజీ కార్పొరేటర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ప్రమోషన్లు లేక మోషన్

**అధికార్లకే ప్రమోషన్లు క్రింది స్థాయి ఉద్యోగులకు ప్రమోషన్లు లేవు అనే ఆవేదన లో ఆర్టీసీ కార్మికులు**

**33 సంవత్సరాలు సర్వీసు దాటిన ప్రమోషన్స్ లేవని ఒక కండక్టర్ కండక్టరుగానే డ్రైవర్ డ్రైవరుగానే రిటైర్ అవుతున్నామనే ఆవేదన**

ఏప్రిల్ 2, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

టీజీఎస్ ఆర్టీసీలో సుమారు 33 సంవత్సరాలు దాటిన ఎటువంటి ప్రమోషన్లు లేవని ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లు తమ ఆవేదనను ప్రభాతవార్త కు వెలిబుచ్చారు. అతి తక్కువ జీతం, అతి ఎక్కువ పని భారం మాదేనని, ఏ సంస్థలో లేని అవమానాలు వేధింపులు మాకేనని. ఏ డిపార్ట్మెంట్ తో పోల్చి చూసినా అత్యధిక మెమోలు, అత్యధిక చార్జీట్లు, అత్యధిక సస్పెన్షన్లు, అత్యధిక రిమూవల్స్ అన్ని మాకేనని తమ ఆవేదన వ్యక్తం చేశారు. చీటికిమాటికి అధికారులు తమను వేధిస్తున్నా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నామని తమ ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో యూనియన్లు ఉన్నప్పుడు మా సమస్యలపై ఎంతో కొంత అధికారులను నిలదీసే అవకాశం ఉండేదని, కానీ కెసిఆర్ ప్రభుత్వం 55 రోజుల సమ్మె సందర్భంగా యూనియన్లను రద్దు చేసిన తర్వాత మరింత పని భారంతో పాటు, పనిష్మెంట్లు ఎక్కువయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే తమకేదో ఒరిగిపోతుందనే ఆనందంతో కాంగ్రెస్కు ఓటు వేస్తే దొందూ దొందే అన్నట్లుగా ఉందని కార్మికులు కో కొల్లలుగా చెప్పుకుంటూ తమ ఆవేదనను వ్యక్తం చేసుకుంటున్నారు. ఎన్నికలు వచ్చేనాటికి వివిధ పార్టీలు ఆర్టీసీ కార్మికుల ఓట్ల కు గాలం వేస్తాయని , ఎన్నికల్లో గెలిచిన తర్వాత అదే గాలాన్ని మా గుండెల్లో గుచ్చుకునేటట్లు చేస్తున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. దేవుడు వరమిచ్చినా పూజారి వరం ఇవ్వట్లేదు అన్నట్లు గత కొద్ది రోజుల క్రితం ఆర్టీసీ లో ప్రమోషన్స్ ఇవ్వాలనే ఆదేశాలతో ఏకంగా బస్సు భవన్ నుండి సర్క్యులర్ వచ్చినా క్రింది స్థాయి అధికారులు తమను పట్టించుకోవడంలేదని ప్రమోషన్లు ఇవ్వకుండా జాప్యం చేస్తూ తమను మరింత వేదనకు గురి చేస్తున్నారని వరంగల్ రీజియన్ లో ఉన్న డ్రైవర్ కండక్టర్ మెకానికులు ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ రీజియన్ లో టీఐ త్రీ వేకెన్సీస్ 26, ఏ డి సి వేకెన్సీస్ 50 వరకు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం మరియు సంబంధిత రవాణా శాఖ మంత్రి పట్టించుకుని ప్రమోషన్లలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి తక్షణమే 33 సంవత్సరాల దాటిన కార్మికులందరికీ ప్రమోషన్ ఇవ్వాలని సంబంధిత మంత్రి ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని ఆర్టీసీ కార్మికులు కోరుతున్నారు. ఇట్టి విషయాన్ని ప్రభాతవార్త ఆర్టీసీ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ను కలిసి అడుగగా త్వరలోనే భర్తీ చేస్తామని అన్నారు.




## సీత శ్రీ రాముల వారి కళ్యాణ మహోత్సవం

వేలేరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త.

శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం



అంగరంగ వైభవంగా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి సీతా శ్రీరాముల వారి ఆశీర్వాదాలు తీసుకొని కళ్యాణ మహోత్సవానంతరం. దేవునికి కట్న కానుకలు చదివించి వారి వారి కోరికలను కోరుకొని. అన్నదాన మహోత్సవానికి హాజరైనారు.

## ఆంబోత్ కావేరి కీ ఆర్థిక సహాయం అందించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**జాతీయస్థాయిలో వాలీబాల్ ఆటలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆంబోత్ కావేరి కీ ఆర్థిక సహాయం అందించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి**

రాయపర్తి ప్రభాతవార్త ఏప్రిల్ 6

నేడు పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో.. రాయపర్తి మండలం, పాణ్య నాయక్ తండా గ్రామానికి చెందిన ఆంబోతు యాకుబ్ కుమార్తె ఆంబోతు కావేరి, వాలీబాల్ క్రీడలో జాతీయ స్థాయి వరకు చేరిన క్రీడాకారీనికి రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించి, అభినందించిన గౌరవ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారుజాతీయస్థాయిలో ప్రతిభ చూపిన క్రీడాకారుని నియోజకవర్గ ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారూ ప్రత్యేకంగా అభినందించారు, ప్రతిభకు



పేదరికం అడ్డు కాదని, విద్యార్థులకు సేవ చేయడంలోనే అసలైన సంతోషం ఉందని తెలిపారు, చిన్నారి కావేరిని ఆదర్శవంతంగా తీసుకొని విద్యార్థులు వారు ఎంచుకున్న రంగాలలో ప్రతిభ చూపాలని అన్నారు. ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారి వెంతొర్రూర్ బ్లాక్ అధ్యక్షుడు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి, మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి మందపురి మహేందర్, నాయకులు కాజామియా, ఓరుగంటి వెంకన్న, కిషన్ నాయక్, దేదావత్ రామ నాయక్, యాకుబ్, గోపాల్ జైశ్రీరామ్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## దళితులతో కలిసి భోజనం చేసిన ఏం.ఎల్. ఏ నాయిని

ఏప్రిల్ 6, ప్రభాతవార్త హన్మకొండ టౌన్ :

హన్మకొండ 4 వ డివిజన్ పెద్దమ్మగడ్డలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబేద్కర్ రాజు ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం ఎస్.సి కాలనీలో ఇనుముల మణెమ్మ ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అనంతరం ఎం .ఎల్. ఏ కుటుంబ సభ్యులకు బట్టలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకం మా జీవితాల్లో వెలుగులు నింపాయనీ అన్నారు. వారు రాష్ట్ర ప్రభుత్వానికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

# దండకారణ్యంలో ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

**ఈనెల 8వ తేదీన హైదరాబాదులో జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయండి**

**తెలంగాణ శాసనసభలో కగార్ వ్యతిరేక తీర్మానం చేయాలి**

*ములుగు ఏప్రిల్ 6, ప్రభాతవార్త :*

సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద ఉదయం 11 గంటలకు జరుగు ప్రజా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి న్యూ డెమోక్రసీ నాయకులు బొమ్మెడ సాంబయ్య అధ్యక్షత వహించగా జిల్లా నాయకులు గంగుల దయాకర్ ఎలకంటి రాజేందర్ రాచర్ల బాలరాజులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరిట దండకారణ్యంలో ఆదివాసి ప్రజలపై కేంద్ర రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు చేస్తున్న



హత్యాకాండను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రజలు జల్ జంగిల్ జమీన్ ఇజ్జత్ అమరా హై అంటూ , అడవిని అడవిలోని సహజ సంపద ,ఖనిజ సంపద వనరులను కాపాడుకునేందుకు పోరాడుతున్న ఆదివాసీ సంఘాలను నిషేధించి ఆ సంఘ నాయకులపై అక్రమ కేసులు బనాయించి జైల్లో పెడుతున్నారని వారు ఆరోపించారు. ఆదివాసి గిరిజన ప్రజల హక్కుల రక్షణ కోసం రాజ్యాంగంలోని ఐదు ఆరు షెడ్యూల్లో ఉన్న చట్టాలను మోడీ అమిత్ షా ల ప్రభుత్వం కాలరాస్తూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నదనీ విమర్శించారు.ప్రత్యేకించి చత్తీస్ గడ్ రాష్ట్రంలో ఆదివాసుల మీద పెద్ద ఎత్తున అణచివేత,నిర్బంధము, జాతి హననాన్ని కొనసాగిస్తున్నదని అంటూ ఇది సామ్రాజ్యవాద బహుళ జాతి సంస్థలకు ,దళారీ నిరంకుశ కార్పొరేట్ సంస్థలకు అటవీ సంపదను కట్టబెట్టెందుకైనని అన్నారు . గత ఏడాది జనవరి నెల ప్రారంభం నుండి నేటి వరకు, 400 లకు పైగా మంది ఆదివాసులను అలాగే మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను ఎన్కౌంటర్ ల పేరుతో చంపేశాయని వారు విమర్శించారు.ఆదివాసి ప్రజలపై జరుగుతున్న నరమేధం ఆపివేయాలని కగార్ కు వ్యతిరేకంగా తెలంగాణ శాసనసభలో తీర్మానం చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు .ఈ మరణకాండ కు వ్యతిరేకంగా జరిగే ధర్నాకు వివిధ వర్గాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి నరసింహారావు బండి కుమార్, బంక బుచ్చన్న, శ్యామల రమేష్, చిరంజీవి, సిహెచ్ నర్సింగం, కుర్రి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాటాపురంలో ఘనంగా సీతారాముల కళ్యాణం,,,!!

**అంగరంగవైభవంగా శ్రీరామ నవమి జాతరను తలపించే విధంగా భక్తులు హాజరు,**

**కళ్యాణం కమనీయంగా జరిపంచిన పెద్దలు**

**మండలంలోనె కాటాపురంలో ఘనంగా నిర్వహన**

*తాడ్వాయి ప్రభాతవార్త (ఏప్రిల్ 06)*

శ్రీరామనవమి లో భాగంగా మండలో ని కాటాపురం రామాలయం వద్ద శ్రీరామనవమి ఘనంగా జరిగింది. రాములోరి కళ్యాణానికి పీతలపై అయిదు జంటలు కూర్చొని కళ్యాణం జరిపించారు. అంగరంగ వైభవంగా చేశారు పులిపెద్ద నర్సయ్య అద్వర్యంలో కళ్యాణం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సీతారాముల కళ్యాణం కమనీయంగా జరిగింది.ఈ కళ్యాణం చేసిన పెద్దలు పులి పెద్దనర్సయ్య ,కడారిసమ్మిరెడ్డి,గండిరాజు,చక్రవర్తుల శ్రీనివాసు, నాలుగు కుటుంబాల పెద్దలు కళ్యాణంమహోత్సవాన్ని నిర్వహించారు. కాటాపురం పరిదిలోని, బెస్తగుంపు, ఐలాపురం, భూపతిపురం, గంగారం, దామెరవాయి, ఎస్సీకాలనీ, గౌడకాలనీ, పెరకవాడ, తదితర



ప్రాంతాలనుంచి భక్తులు తరలివచ్చారు. శ్రీరామనవమికి గ్రామ మపెద్దలు, ప్రముఖులు,హాజరైనారు యువకులు గ్రామస్తులు సేవలు అందించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులతో రామాలయ ప్రాంగనమంతా కిటకిటలాడింది. చక్రవర్తుల శ్రీనువాస్ గుడి అర్చనకుసాయం!!కాటాపురం గ్రామస్తులు పూర్వకాలం పెద్దలు ప్రదాత గుడి అర్చనకు 2500 సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. శ్రీరామనవమి కళ్యాణం అనంతరం ఈప్రకటన చేశారు బడికి వెల్లె విద్యార్థులు గుడిని సందర్శించి సీతారాములను దర్శించుకున్న వాళ్లకు తీర్థ,ప్రసాదాన్ని ఇచ్చేందుకు ఈసాయం చేస్తున్నట్లు తెలిపారు. బడికి ముందుగా గుడిలో దర్శనం అయితె బాగా తెలివి తేటలు వస్తాయని అన్నారు.ప్రతిభ వంతులు అవుతారని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి ఏదోక సాయం చేస్తున్నారు. ఆ దాత కుటుంబం శ్రీరాముని కరుణ, కటాక్షం తొసల్లగా ఉండాలని కోరుకుందామని అయ్యగారు అన్నారు.టెంట్ మల్లయ్యసేవలు అభిన నంద నీయం!!కాటాపురంలోని రామాలయం వద్ద జరిగిన శ్రీరామనవమికి టెంట్ మల్లయ్య సేవలు అందించారు యువకులు టెంట్లను ఏర్పాటు చేయడంతో వచ్చిన భక్తులంతా ఆటెంట్ల నీడలో సేదతీర్చుకున్నారు. టెంట్ మల్లయ్య గతంలో కంటె ఈసారి శ్రీరామనవమికి పెద్ద ఎత్తున సాయ,సహకారాలు అందించడం ఎంతొగొప్ప విషయమని భక్తులు, గ్రామ ప్రజలు అభినంద నీయమన్నారు. గ్రామపెద్దలు, యువకులు మహిళలు పెద్ద ఎత్తునహజరైనారు.గతంలో కంటె ఈసారి టెంట్లను ఏర్పాటును పెంచి సేవలందించారు .ఎంతొ గొప్పవిషయమన్నారు

## భారతీయ జనతా పార్టీ 45వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ గ్రామ గ్రామాన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. అదేవిధంగా వెంకటాపురం మండలంలో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా పార్టీ దిమ్మ వద్ద జెండా ఆవిష్కరణ సీనియర్ నాయకులు సంక వేమ సుందర్ జిల్లా కార్యదర్శి అట్లూరి రఘురాం గారి చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం వాజ్పేయి గారి హయాం నుండి నేటి వరకు పార్టీ వెంకటాపురం మండలంలో సీనియర్ కార్యకర్తగా ఉన్న సంక వేమ సుందర్ గారిని పట్టు శాలువాతో ఘనంగా కార్యకర్తలందరూ సన్మానించడం జరిగింది. మిఠాయిలు పంచి వేడుక చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ మెంబర్ బొల్లె సునీల్, మండల ప్రధాన కార్యదర్శి సాధన పల్లి విజయ్, సీనియర్ నాయకులు మోదాల సంతోష్ కుమార్, బీజేవైఎం అధ్యక్షుడు నోముల శ్రీ కిషన్, ఉపాధ్యక్షుడు చిట్టెం ఈశ్వరరావు, బూత్ అధ్యక్షుడు తాడేటి జయరాం, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తోట సతీష్, కుంజ నరేందర్, చిట్టెం మురళి, కోగిల శీను, మట్టి రమేష్, నాగేంద్రబాబు, మొదల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే పల్లా ప్రజలకు చేస్తున్న సేవలు హర్షణీయం

*తరిగొప్పుల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*

జనగామ నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న సేవలు అభినంద నీయమని బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా కన్వీనర్ కొండ కుమార్ అన్నారు. రాష్ట్రంలోని ఎమ్మెల్యేల పనితీరుపై ఓ స్వచ్ఛంద సంస్థ జరిపిన సర్వేలో జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డి పనితీరు బాగుందని రావడం సంతోషకరమని, కేవలం పనితీరే కాకుండా నిత్యం ప్రజల కోసం పాటుపడే నాయకుడు ఎవరైనా ఉన్నారంటే అది కేవలం పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజల ఆరోగ్యం బాగుండాలని తన సొంత ఆసుపత్రిలో జనగామ నియోజకవర్గ ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించడం గొప్ప విషయమని, ఇది జనగామ ప్రజల అదృష్టం అని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండే ఆయన మరింత సేవ చేస్తూ మొదటి స్థానం సాధించాలని కోరుకున్నారు.

## అన్నదానం చేసిన కొమురవెల్లి కోటిలింగం

**గత పది ఏళ్లుగా లక్ష్మీదేవి పేటలో అన్నదానం**

*వెంకటాపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :*



శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వెంకటాపూర్ మండలంలోని లక్షీ ్మదేవి పేట గ్రామంలో స్థానిక వ్యాపారి, ఆర్యవైశ్య సంఘం వెంకటాపూర్ మండల అధ్యక్షుడు కొమురవెల్లి కోటిలింగం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్షీ ్మదేవి పేట గ్రామంలో జరుపుతున్న సీతారామ కళ్యాణం లో హాజరైన భక్తులకు ఆయన అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం గత 10 సంవత్సరాల నుంచి తాను స్వయంగా నిర్వహిస్తూ భక్తుల మన్నలను పొందుతున్నారు. అలాగే సీతారాముల ఆశీర్వాదం తీసుకుంటున్నారు. స్థానిక వ్యాపారులు కొమురవెల్లి వేణు, కటకం శివకుమార్, కటకం సతీష్, చిటికేసి చంద్రశేఖరం ఉన్నారు.

## పసర లో అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక నిర్వహించిన వేదపండితులు**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*

మండలంలోని పసర రామాలయంలో సీతారాముల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగింది. వేదమంత్రోచ్ఛరణల నడుమ సీతరాములవార్లకు వేదపండితులు కల్యాణ క్రతువు నిర్వహించారు. రామాలయానికి స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో అత్యధిక సంఖ్యలో పోటెత్తారు. శ్రీరామ నామ జపంతో అంతా రామమయంగా ఆ ప్రదేశమంతా మారింది. మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము దంపతులు, మండల ఎంపీఓ పూనెం శరత్ బాబు దంపతులు, జక్కు శోభన్ దంపతులు,



హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ మేనేజర్ హరింద్రనాథ్ దంపతులు,వేద పండితులు డింగిరి రంగాచార్యులు, సునీల్, హరీష్ ల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. మంగళవాయిద్యాలతో తీర్థపుబిందె, నిత్యార్చన, నిత్యహోమం, శ్రీరామంజనేయ మూలమంత్ర హవనము, బలిహరణ అనంతరం తీర్థప్రసాద కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు విశేషసంఖ్యలో కల్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఆదివారం అన్నసమారాధన జరిగింది. పసర సిఐ గద్ద రవీందర్ పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్లు అన్నసమారాధనను లాంఛనంగా ప్రారంభిం చారు.పసర రామాలయ కమిటీ సి, ఐ.ని,ఎస్,ఐ. ని, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రామాలయ ఆలయ కమిటీ, మాజీ సర్పంచ్ ముద్దబోయిన రాము, బుర్ర సురేందర్ గౌడ్, జీవంజి కృష్ణమూర్తి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, జీవంజి జనార్ధన్,ఆకుల ధనుంజయ, జాడి వెంకట్, పులుగుజ్జు వెంకన్న, దేపాక కృష్ణ, సంసుత్ రాజన్న నాయక్, మడిపల్లి శ్యాంబాబు, బుర్ర వేణు గౌడ్, గొంది కిరణ్, జక్కు రణదీప్ గౌడ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి,తత్తరి రాజు, బజార్ క్రాంతి,బండి మనీ, దిమ్మిక రాజేష్, రమేష్, విజయ్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### శ్రీ సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో

# రాష్ట్రం అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు**

**కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

*ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 06, ప్రభాత వార్త :*



స్వగ్రామమైన ఏటూరునాగారం రామాలయంలో సీతా రామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొన్న ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ములుగు జిల్లా ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ రోజు దేశ వ్యాప్తంగా కూడా సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం అత్యంత అంగరంగ వైభవంగా జరుగుతున్నది. ఆ సీతారామచంద్ర ఆశీస్సులతో ఈ రాష్ట్రం, ములుగు జిల్లా అభివృద్ధి వైపు పయనించి ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, పాలకులకు మంచి భక్తిని ముక్తిని కలిగిస్తూ, వారికి మంచి పాలన అందించే విధంగా రాముల వారి ఆశీస్సులు ఉండాలని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, తాడూరి రఘు, ఎండి వలి బాబా, దన్నపునేని కిరణ్, కాకులమర్రి భాస్కర్ బాబు, వావిలాల పోశయ్య, కుమ్మరి చంద్రబాబు, జాడి బోజారావు, మెరుగు వెంకటేశ్వర్లు, లొట్ల పెట్టల రాజేష్, కాళ్ల రామకృష్ణ, వావిలాల కిషోర్, దేపాక శ్రీరాములు, వావిలాల రామ్ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండగలాసీతారాముల కళ్యాణం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా**

**అధ్యక్షుడుపైడాకుల అశోక్**

*గోవిందరావుపేట ప్రభాతవార్త*



గోవిందరావుపేట మండల కేంద్రంలోని గోవిందరావుపేట, చల్వాయి, పసర, దుంపెల్లిగూడెం గ్రామాల్లోని రామాలయంలో ఆదివారం నాడు సీతారాముల కళ్యాణ వేడుకలకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని కన్నుల పండుగగా జరిగే సీతారాముల కళ్యాణాన్ని వీక్షి ంచి, స్వామి వార్ల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ,ప్రతి గ్రామంలో అత్యంత వైభవంగా ప్రతి ఏటా నిర్వహించే వివాహ వేడుక సీతారాముల వివాహ వేడుక అని, సీతారాముల జంట ఎంతోమందికి ఆదర్శం అని, ఒకరిని ఒకరు అర్థం చేసుకుంటూ, ఒకరి మాటకు ఒకరు వింటూ, ఆది దంపతులుగా ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దంపతులు సీతారాములు అని, ఆ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని కాంక్షి స్తూ, ప్రతి ఒక్కరు సుఖః సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, గోవిందరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, పెండెం శ్రీకాంత్, గణపాక సుధాకర్, మిరియాల యాదగిరి రెడ్డి, అనిల్ యాదవ్, జక్కు రంజిత్ గౌడ్, గొంది కిరణ్, కొల్లు శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి సంధ్య, పోరిక శాంత, గాజుల శివ, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందచేయ్యడమే బీజేపీ లక్ష్యం

**బిజెపి దళిత మోర్చా రాష్ట్ర**

**నాయకుడు**

**జాడి రామరాజు నేత**

*ఏటూరునాగారం రూరల్,ఏప్రిల్ 06, ప్రభాత వార్త :*



భారతీయ జనతా పార్టీ కన్నాయిగూడెం మండలపార్టీ అధ్యక్షులు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల 29 వ బూత్ లో బీజేపీ 45వ ఆవిర్భవ దినోత్సవ సందర్భంగా బిజెపి జెండా ఎగరేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత, బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్దన్ పాల్గొన్నారు. అనంతరం జాడి రామరాజు నేత మాట్లాడుతూ, బీజేపీ పార్టీని స్థాపించిన భారత రత్న అటల్ బిహార్ వాజపేయ్, లాల్ కృష్ణ అద్వాని స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకొని 45వ సంవత్సరం లోకి అడుగు పెడుతున్న సందర్భంగా జాడి రామరాజు నేత మాట్లాడుతూ భారత రత్న మాజీ ప్రధాన మంత్రి శ్రీ శేషులు అటల్ బిహారి వాజాపేయి, లాల్ కృష్ణ అద్వానీ, మురళి మనోహర్ జోషి పెద్దలు భారత దేశం లో ప్రతి నిరుపేదల కుటుంబాలకి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సంక్షేమ పథకాలు అందేవిదంగా ఉండాలనే సంకల్పంతో 1980ఏప్రిల్ 6 తేది రోజున బీజేపీ పార్టీని స్థాపించి 1982లో 2 పార్లమెంట్ ప్రస్థానం మొదలుపెట్టిన బీజేపీ పార్టీ భారత రత్న అటల్ బిహార్ వాజపేయి అద్వానీ నాయకత్వం లో దేశ ప్రజలకోసం అనేక పోరాటాలు చేసి 1998 లో అధికారం లోకి వచ్చిన తర్వాత నాడు దేశ రక్షణ కోసం కార్గిల్ లో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. అదేవిదంగా 2004 లో పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్షపార్టీ గా నాటి అధికార కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై కుంభ కోణాలపై పోరాడిన చరిత్ర బీజేపీ అన్నారు. అదేవిదంగా 2014 లో నరేంద్ర మోదీ నాయకత్వం లో అధికారం లోకి వచ్చిన తర్వాత గ్రామాలలో సీసీ రోడ్లు కానీ, ఉచితంగా బియ్యం పీఎం విశ్వకర్మ ముద్ర లోన్స్ పీఎం ఈ జి పి లోన్స్ పథకాలు ప్రవేశ పెట్టి చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతావాదం ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయవాదమే సిద్ధాంతంగా సర్వస్పర్శి సర్వవ్యాపిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతియొక్క కార్యకర్తకి, నాయకులకు మరియు మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దళిత మోర్చా అధ్యక్షులు వావిలాల జనార్దన్, మండల ప్రధాన కార్యదర్శి జనగాం ఆనంద్, మండల ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం, మండల ఉపాధ్యక్షురాలు పానుగంటి సంగీత, కావేరి రాజేష్, సునార్కని మియ్య, గందర్ల రామాంజనేయులు, జనగాం తిరుపతి, జనగాం సతీష్ రావు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏటూరునాగారం వార్త

### కాటాపురంలో మహా అన్నదానం

**సాయసాకారం అందించిన గ్రామపెద్దలు**

**కడారి సమ్మిరెడ్డి అధ్వర్యంలో అన్నదానం**

*తాడ్వాయి(ప్రభాతవార్త (ఏప్రిల్ 06)*



మండలంలోని కాటాపురంలో మహా అన్నదానం నిర్వహించారు. కదారి సమ్మిరెడ్డి ఈ అన్నదానికి పూర్తిగా సేకరించారు. పెద్దమనుషులు ముట్టెని లక్ష్మయ్య, మద్దూరిరాములు, పల్నాటిసత్యం,కంచరిరాజు, చిట్టెనేని శ్రీను, ఉదయం నుంచి మధ్యహ్నం దాక ఎండతీవ్రతను సైతం లెక్కచేయక ఇబ్బంది పడుతు వంటలను వండారు. యువకులు పాలకూర్తిరవి, కృష్ణాచారి, తోటసత్యం, సేవలందించారు. చుట్టపక్కల గ్రామాల మహిళలు, పిల్లలు అన్నదాన కార్యక్రమానికి హాజరై రకరకాల కూరగాయల వంటలు, పండ్లను పంపిణీ చేశారు. పులిహోరను వండించగా బోజనాలు చేసి తృప్తిగా బోజనం చేసి వంటలు బాగున్నాయని సంతోషపడ్డారు. మహ అన్నదానానికి కాటాపురం, ఐలాపురం, బెస్తగుంపు, దామెరవాయి, గంగారం, ఎస్సీ కాలనీ, దొరొల్లవాడ, గౌడకాలనీ, తదితరగ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అన్నదానం కంటెముందుగా శ్రీరామ నవమి వప్పుడి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంపిణిచేశారు. శహ అన్నదానం దాగా జరిగింది. భక్తులుకూడా సంతోషపడ్డారు. అన్నదానానికి హజరైనవారిలో పెద్దలు గ్రామస్తులు, యువకులు, వంటమషులు, పెరకవాడ, దిడ్డొళ్లవాడ, బొడ్రాయి గుంపు, పాతస్టాండు వాడ, తదితరులు పాల్గొన్నారు.

### పసర లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*గోవిందరావుపేట ప్రభాతవార్త.*



మండలంలోని పసర నాగారం గ్రామంలో ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. అలాగేపసర చౌరస్తాలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు బిజెపిజండాను ఎగరవేసినారు. అనంతరం భాజపా మండల ప్రధాన కార్యదర్శి పసుల బాబురావు మాట్లాడుతూ, 1980 ఏప్రిల్ ఆరవ తేదీన భారతీయ జనతా పార్టీ ఆర్భివం జరిగిందని ఈ సందర్భంగా మండల నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని అన్నారు. జాతీయం భావం కారణంగా పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన నాయకులు మరియు కార్యకర్తలు అందరిని స్మరణ చేసుకుంటూ దేశ నిర్మాణం కోసం అంకితమై కోట్లాది కార్యకర్తల నమ్మకంతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిన భారతీయ జనతా పార్టీ అని అన్నారు. గడిచిన 45 సంవత్సరాల కాలం నుండి కార్యకర్తల అంకుదిత దీక్షతోనే పార్టీ ఈ స్థాయిలో ఉంది అని దేశానికి సేవ చేసే భాగ్యం దక్కిందంటే కార్యకర్తలు ఏ స్థాయిలో పనిచేశారు అని తెలుస్తుంది అన్నారు. తెలంగాణలో కూడా మనందరం కలిసి అధికారమే లక్ష్యంగా ప్రజలకు సేవ చేయడమే ధ్యేయంగా పనిచేస్తే అధికారంలోకి తప్పక వస్తాము అని తెలిపారు దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అంత్యోదయంగా పనిచేయాలని సంకల్పించిన మన ప్రధాని నరేంద్ర మోడీ గారి లక్ష్యంలో మనం భాగస్వాములం అవ్వాలంటే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలని ప్రతి కార్యకర్త సంకల్పించాలని తెలిపారు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి, కర్ర సాంబశివ రెడ్డి, కొమరపాటెం ధర్మారావు, ఆకుల రవీందర్,కమటం కిరణ్ కుమార్, కొత్త సుధాకర్ రెడ్డి, రమేష్,సోమిరెడ్డి,యార్లగడ్డ నాగేశ్వరావు, చందా జ్యోతి, బండి వేణు, మురళి కిషోర్,రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

పట్టణంలోని మున్సిపాలిటి పరిధిలో బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ కాంటెస్టెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డా.కంభంపాటి పుల్లారావు 13వ వార్డు అంబేద్కర్ సెంటర్‌లో 161వ బూత్‌లో ఘనంగా నిర్వహించి ఆ పార్టీ జెండాను ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ చిట్టచివరి పేదల సంక్షేమమే లక్ష్యంగా అంత్యోదయ విధానంతో ఏకాత్మక మానవతవాదం, ఆచరణగా ఆర్థిక, సాంస్కృతిక జాతీయ వాదమే సిద్ధంతంగా సర్వస్పర్శి- సర్వవ్యాప్తిగా దేశవ్యాప్తంగా నలుమూలల విస్తరించి వికసిత్ భారత్ నిర్మాణమే లక్ష్యయంగా, దేశహితం కోసం పనిచేస్తున్న ప్రతి యొక్క కార్యకర్తకి నాయకులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, సీనియర్ నాయకులు చిన్న రవీందర్‌సింగ్, జిల్లా అధికార ప్రతినిధి మల్యాల వినయ్‌కుమార్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి పంజాల రాము, జిల్లా గిరిజన మోర్చ ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, పట్టణ ఉపాధ్యక్షులు శివసింగ్, 152వ బూత్ అధ్యక్షులు రమేష్‌పాండ్యా, మల్లాజీ నరేందర్, సీనియర్ నాయకులు మడ్డపల్లి క్రాంతికుమార్, పప్పు రాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



**-164వ బూత్ ఆధ్వర్యంలో....:** నర్సంపేట పట్టణంలోని 24వ వార్డులోని 164వ బూత్ అధ్యక్షులు చిలువేరు అన్వేష్ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ ఆవిర్భావ వేడుకలకు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్ల రామచంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డెపల్లి నర్సింహరాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నర్సంపేట ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ కూనమల్ల పృథ్విరాజ్, కో కన్వీనర్లు సామల ప్రవీణ్‌కుమార్, ఘౌటం నిశాంత్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల రామ్‌చందర్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....:** భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం మండల కేంద్రంలోని బస్టాండు కూడలిలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తడుక వినయ్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం పార్టీ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. అనంతరం వినయ్‌గౌడ్ మాట్లాడుతూ దేశహితమే ధ్యేయంగా ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా భారతదేశాన్ని విశ్వగురువుగా నిలుపాలన్న లక్ష్యంతో ఎందరో కార్యకర్తలు నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై ఏకాత్మ మానవతవాదం అంత్యోదయ ఆలంభనగా క్రమశిక్షణకు పెట్టిందిపేరుగా భారతీయ జనతా పార్టీ నిలిచిందని ఆయన గుర్తు చేశారు. దేశంలోనే నేడు అతిపెద్ద పార్టీగా అవతరించిందని ఆయన పేర్కొన్నారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి మిఠాయిల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి తడుక అశోక్‌గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొద్దిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మండల నాయకులు పెరుమాండ్ల కోటి, వల్లె పర్వతాలు, ఈర్ల నాగరాజు, నాగిరెడ్డి, రాజిరెడ్డి, కామెర పాపయ్య, తిరుపతి, మనోహర్‌రావు, చిరంజీవి, నరేష్,



కుమారస్వామి, సుధాకర్, సునిల్, శివ, శరత్ తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో....:** బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు దామరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దింకదువ్వ రంజిత్‌లు బిజెపి జెండ ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు వీరేంద్రనాథ్, కోరె రాకేష్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, యూత్ అధ్యక్షుడు కొనకటి నవీన్, సోషల్ మీడియా మండల కన్వీనర్ కీసరి సాంబరాజు, అమీనాబాద్ బూత్ అధ్యక్షుడు మురారి విజయ్, అక్కలచెడ బూత్ అధ్యక్షుడు కాటి హరిష్, పాపయ్యపేట బూత్ అధ్యక్షులు మరాఠి ఉప్పలయ్య, చంద్రమౌళి, కోనాపురం బూత్ అధ్యక్షులు నరేష్, అఖిల్, సీనియర్ నాయకులు పెద్ద శ్రీను, చిన్న శ్రీను, రాజ్‌కుమార్, రవితేజ, నరేష్, వడ్లకొండ రాజశేఖర్ తదితరులు ఆపల్గొన్నారు.

# రెండెకరాల మొక్కజొన్న చేను అగ్గిపాలు

**-రెండులక్షల పంట నష్టం..**

**-లబోదిబోమంటున్న బాధిత రైతులు**

నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు లేదా అనుమానస్పద స్థితా అనేది తెలియదు కాని రెండు ఎకరాల మొక్కజొన్న పంట చేను అగ్నికి ఆహుతై సుమారు రెండు లక్షల రూపాయల పంట నష్టం వాటిల్లిన సంఘటన ఆదివారం మండల కేంద్రం



శివారులోని చోటుచేసుకుంది. బాధిత రైతుల కథనం ప్రకారం మండల కేంద్రానికి చెందిన మూటిక వీరన్న, కమలమ్మ రైతు దంపతులకు రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో మొక్కజొన్న పంటను సాగు చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల పంట చేల్లలోని మొక్కజొన్న కంకులను వీరిచి అక్కడక్కడ ఉంచారు. ఆదివారం మధ్యాహ్నం వేల ప్రమాదవశాత్తు, అనుమానస్పద స్థితా అనే కోణంలో ఆ రెండు ఎకరాల పంట అగ్నికి ఆహుతి కావడంతో బాధిత రైతులు లభోదిబోమంటూ కన్నీటి పర్యాంతమయ్యారు. పంట చేల్లలోని మంటలు, పొగ బావుటంగా కనిపించడంతో సమీప రైతులు బాదిత రైతులకు తెలియజేయడంతో పాటు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అప్పటికే రెండు ఎకరాల పంట పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది స్థానిక పోలీస్ సిబ్బంది రెవిన్యూ సిబ్బంది అగ్నికి ఆహుతైన పంట పంట సంఘటన స్థలానికి చేరుకొనే సరికే పూర్తిగా పంట దగ్ధమై చల్లారిపోయింది. దీంతో బాదిత రైతును వివరాలు అడిగి తెలుసుకొని సంబంధిత అగ్నిమాపక శాఖ అధికారులు విచారణ చేపట్టడంతో పాటు పంచనామ నిర్వహించారు. చేతికందిన పంట అగ్నికి ఆహుతి కావడంతో బాధిత రైతులతో పాటు పలువురు కన్నీటి పర్యాంతమయ్యారు. అగ్నికి ఆహుతైన పంటను అగ్నిమాపక సిబ్బంది హెడ్‌కానిస్టేబుల అయ్యూం, రాజు, స్థానిక పోలీస్‌సిబ్బంది వినయ్, రెవిన్యూ సిబ్బంది హరీశ్‌లతో పాటు స్థానిక నాయకులు మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి, బత్తిని మల్లయ్య, పాండవుల రాంబాబు, మేడిపల్లి రాజు, వైనాల మధు, హరీశ్, తదితరులు పంటను పరిశీలించారు.



## నేత్రపర్వంగా సీతారాములోకి కళ్యాణం

**-మండలం మొత్తం పండుగ వాతావరణం**

నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



ఏకపత్నివ్రతుడు మాటతప్పని మహానుభావుడు శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణమహోత్సవం లోకమాతైన సీతాదేవితో శ్రీరాముల నవమిని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అన్ని గ్రామాలలో నేత్రపర్వంగా జరిగింది. వేకువజామునుండే గ్రామాలలోని శ్రీరామ సంకీర్తనలు వినిపించగా గ్రామాలలోని ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం భక్తులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో ఉత్సవ విగ్రహాలకు ఘనంగా కళ్యాణమహోత్సవం జరిపించగా గోటితో ఒలిసిన బియ్యాన్ని అక్షింతలుగా మార్చి దేవతామూర్తులకు తలుబాల బియ్యంలా ఉపయోగించారు. మండలంలోని పలు గ్రామాల్లో సైతం ఇంట్లో జరిగే పెండ్లి తంతు మాదిరిగా ఎదురుకోల్లు, నిశ్చయతాంబూలం లాంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మహాన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ కమిటి సభ్యులు నిర్వహించారు. మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు స్థానిక అభయాంజనేస్వామి దేవాలయం ప్రాంగణంలోని వాగ్దేవి కళాసంస్థ వేదికపై సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించి మహాన్నదాన కార్యక్రమం పానకం, ప్రసాదనం వితరణ చేపట్టారు. దీంతో సీతారామాంజనేయస్వామి భజనలు, అంభరాన్ని అంటేవిధంగా భక్తులు ఆలపించారు. అనంతరం సాయంత్రం వేళ దేవతామూర్తులను విగ్రహాలను ఉత్సవ కమిటి సభ్యులు గ్రామాలలోని పురవీదుల్లో మహాశోభయాత్ర నిర్వహించారు. మొత్తంగా సీతరాములోరి కళ్యాణం నేత్ర పర్వంగా జరిగిందని మండల ప్రజలు ఆనందోత్సవాల మధ్య పేర్కొన్నారు.

## కన్నుల పండుగగా సీతారామ కళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



సీతారాముల కళ్యాణ వేడుకలు మండలంలో ఆదివారం ఘనంగా జరిగాయి. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. చెన్నారావుపేటలోని సీతారామాంజనేయస్వామి ఆలయంలో కళ్యాణం కడు రమనీయంగా జరిగింది. అలాగే పాతముగ్దుంపురంలో ననుమాస రాధిక-కర్ణాకర్, సుంకరి రమాదేవి-రాజు దంపతులు అలాగే సదిరం రామ-రాజు, ములుక కళావతి-ఐలయ్యతో పాటు మరికొంత మంది గ్రామ పెద్దలు కళ్యాణంలో పాల్గొని వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమీనాబాద్‌తో పాటు మరికొన్ని గ్రామాల్లో సాంప్రదాయ బద్దంగా వేడుకలు నిర్వహించారు. చెన్నారావుపేటలోని సిద్దేశ్వరలయానికి ఉదయం నుండి భక్తులు తరళివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కాగా చెన్నారావుపేటలో కంది కృష్ణచైతన్యరెడ్డి, వేబ్రిడ్జి యజమాని లింగాపురం నివాసి శివకుమార్‌లు అన్నదానానికి ఒక క్వింటా బియ్యం అందించారు. అలాగే సాయంత్రం వేళ సీతరాముల దంపతుల లక్ష్మణ హనుమంతుడి విగ్రహాలను భారీ ఊరేగింపు చేపట్టారు.

## రాములోరి కళ్యాణంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట, ఏప్రిల్ 6, ప్రభాతవార్త



శ్రీరామనవమిని పురస్కరించుకొని భద్రాచలం శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే దొంతి వ రా ద.ˇ వ ెం డ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి రాములోరి కళ్యాణంలో పాల్గొని రాములవారి ఆశిస్సులు తీసుకున్నారు. నర్సంపేట నియోజకవర్గం సుభిక్షంగా ఉండటంతో పాటు అన్ని విధాల అభివృద్ధి చెందాలని రాములవారిని వేడుకున్నట్లు స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మాధవరెడ్డితో పాటు మార్కెట్ కమిటి చైర్మన్ పాలాయి శ్రీనివాస్, నాయకులు పడిదెల నవీన్‌కుమార్‌లు ఉన్నారు.

## కన్నుల పండుగగా కోదండరాముని కళ్యాణం

*ప్రభాత వార్త. ఖిలా వరంగల్ .*

ఈరోజు ఆదివారం సత్య సాయి నగర్ లోని పోచమ్మ దేవాలయ ఆవరణలో పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా కోదండరాముని కళ్యాణం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో గుర్రపు రవిచందర్, రాధిక మరియు పిన్నింటి రాజేశ్వర రావు, సులోచన దంపతులు పీటలపై కూర్చొని కళ్యాణం జరిపించడం జరిగింది. శ్రీ సీతారాముల వారి కళ్యాణం లో పోసే ముత్యాల తలంబ్రాలను కక్కెర్ల సంతోష్ గౌడ్, సరిత. దంపతులు మరియు కస్తూరి సతీష్, సింధుజ. బానోతు సునీల్ నాయక్, పబిత దంపతులు శాస్త్రోత్తంగా మేళ తాళాలతో కళ్యాణ మండపానికి తీసుకురావడం జరిగింది. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని సత్యసాయి నగర్ కాలనీ అధ్యక్షులు అనుమాస రాంబాబు మాట్లాడుతూ కోదండ రాముని జీవితం ఎన్నో త్యాగాలకు, పరిపాలన దక్షతకు,ప్రతిరూపమని సీతారాముల బంధం అజరామరమైనదని, లోక కళ్యాణం కారకం సీతారాముల కళ్యాణం. అని జన్మ పరంగా వచ్చే మలిన ఖర్మలు ఈ సందర్భంగా తొలిగిపోయే అవకాశం ఉంటుందనే నమ్మకం భక్తుల్లో ఉంటుందని తెలిపారు. ప్రతి వ్యక్తి భక్తి మార్గంలో నడవాలని, సీతా రాముల ఆశీర్వాదాంతో ప్రతి ఇంటిలో శాంతి,సౌభాగ్యం కలగాలని,సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం లో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి తరిగల శ్రీధర్ రావు కోశాధికారి నాగ బండి శ్రీనివాస్ గుప్తా మరియు కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు కళ్యాణ అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.



## గ్రూప్ వన్ ర్యాంకర్ అపూర్వకు ఘనంగా సన్మానం

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదల చేసిన గ్రూప్ వన్ ఫలితాలలో రాష్ట్రస్థాయి 15వ ర్యాంకు, మల్టీ జోన్ 1లో ఏడవ ర్యాంకు సాధించిన మంద అపూర్వకు స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. మంద అపూర్వ 2022 యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ లో ఆల్ ఇండియాలో 646 ర్యాంకు సాధించి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా లో అసిస్టెంట్ డైరెక్టర్ గా మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ శాఖలో ప్రస్తుతం ముంబైలో పని చేస్తున్నారు. అపూర్వ బీటెక్ సివిల్ ఇంజనీరింగ్, ఎంటెక్ స్ట్రక్చరల్ ఇంజనీరింగ్ ను ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తిచేశారు. హనుమకొండకు చెందిన అపూర్వ కు ఆదర్శం వారి తల్లిదండ్రులు. తండ్రి ఆచార్య మంద అశోక్ కుమార్ కాకతీయ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగంలో పనిచేసే పదవి విరమణ పొందారు. తల్లి రజని దేవి హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్‌లో ప్రైమరీ స్కూల్ హెచ్ఎంగా పనిచేస్తున్నారు. అపూర్వకు ఇద్దరు అన్నయ్యలు ఉన్నారు. పెద్ద అన్నయ్య అరుణ్ సాఫ్ట్వేర్ ఇంజనీర్‌గా అమెరికా లోని కాలిఫోర్నియాలో పనిచేస్తున్నారు. రెండో అన్నయ్య ప్రముఖ ఫార్మసీ కంపెనీకి డైరెక్టర్‌గా మహారాష్ట్ర రాష్ట్రంలోని పూనే లో పనిచేస్తున్నాడు. ఇటీవల మంద అపూర్వ కు బి. రఘు కార్తీక్‌తో వివాహం జరిగింది. రఘు కార్తీక్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో శ్రీవెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలకు మేనేజింగ్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో గుజ్జుల వసంత మహేందర్‌తో పాటు స్థానిక పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్సుగుట్టపై వైభవంగా సీతారామచంద్ర స్వామి కళ్యాణం.

**మంత్రి కొండ సురేఖ, మేయర్ చొరవతో ఆలయానికి అభివృద్ధి.**

**విద్యుత్ లైటింగ్ సిస్టం కు రూ 15 లక్షల నిధులు మంజూరు.**

**40 డివిజన్ కార్పొరేటర్ మరమల్ల రవి.**

*వరంగల్ కలెక్టరేట్ ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*

అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణిల సహకారంతో ఉర్సు గుట్ట పైన గల శ్రీ గోదా సీత రంగనాథ స్వామి దేవస్థానమును శ్రీరామనవమి వేడుకలకు అన్ని విధాల అభివృద్ధి పరచామని, త్వరలో రూ 15 లక్షలు నిధులతో విద్యుత్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయబోతున్నామని 40 కార్పొరేటర్ మరమల్ల రవి అన్నారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ నగరంలోని 40 వ డివిజన్ లో ఉర్సు గుట్ట పైన గల శ్రీగోదా సీతా రంగనాథ స్వామి ఆలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణం మహోత్సవ వేడుకలు ఆలయ ప్రధాన అర్చకులు భాస్కర స్వామి హరిప్రసాద్ లక్ష్మీ ౖప్రసాదులు మంత్రోచరణ నడమ అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు 40 డివిజన్ కార్పొరేటర్ మరమల్ల రవి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించడానికి ఉర్సు పరిసర ప్రాంతాల ప్రజలు వందలాదిగా భక్తులు తరలివచ్చి కళ్యాణ మహోత్సవాలను వేడుకలను తిలకించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మర మండల రవి మాట్లాడుతూ... ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండి, ఆరోగ్యంగా జీవించడానికి లోక రక్షకుడైన శ్రీ సీతారామచంద్రమూర్తి కృప కలగాలని, ఆయన డివిజన్లోని ప్రజలందరినీ ఆశీర్వదించి దీవించాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఆలయ భక్తులు లక్ష్మీ ౖనారాయణ తౌడు జానదేవ్ గట్ల నరేందర్ అడ్డగట్ల జ్ఞానేశ్వర్ భరత్ కార్తీక్ క్రాంతి సురేష్ మహేష్ పిల్లలతో పాటు 2020 రంగలీల వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.






## శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవంలో మేయర్

*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త*

ఆదివారం శ్రీ రామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ బట్టల బజార్ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయం శ్రీ రామ లింగేశ్వర ఆలయం లో ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ సమీపం లో బంగారు వర్తక సంఘం ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం లో శివ నగర్ లోని సీతారామ చంద్ర స్వామి ఆలయం లో రంగశాయి పేట లోని రామాలయం లేబర్ కాలనీ తో పాటు చార్ బౌలి ప్రాంతాలలో నిర్వహించిన సీతారామ కళ్యాణ మహోత్సవాల లో వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ప్రభాకర్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు గందే కల్పన, గుండు చందన పూర్ణ చందర్, ఆలయ అర్చకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నడికుడా లో ఘనంగా సీతారాముల కళ్యాణం

*నడికూడ, ఏప్రిల్ 6,ప్రభాతవార్త :*

శ్రీరామనవమి సందర్భంగా నడికూడ మండల కేంద్రంలో భక్తాంజనేయ స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కళ్యాణ మహోత్సవానికి గ్రామంలోని పలువురు దంపతులుగా హాజరై పట్టువస్త్రాలు సమర్పించి కళ్యాణంలో పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అన్నప్రసాద కార్యక్రమం.....కళ్యాణ మహోత్సవ వేడుకలు అనంతరం ఆలయ ప్రాంగణంలో పాత గ్రామపంచాయతీ సమీప గల వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు,భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## మార్కెట్‌కమిటీ సూపర్‌వైజర్‌పై దాడిపట్ల పోలీసులకు ఫిర్యాదు

*జనగామ టౌన్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*

అకారణంగా దుర్భాషలాడిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లుతున్న బాధితుడిపై దాడికి పాల్పడిన సంఘటన నెలకొంది. ఆదివారం బాధితుడు జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ సూపర్‌వైజర్ వంగాల నాగార్జున పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాడని, శనివారం సాయంత్రము పులి సతీష్ అని చెప్తూ ఫోన్ చేసి తన నోటికి వచ్చినట్లుగా దుర్భాషలాడడంతో ఈవిషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదుచేసేందుకు వెళ్తుండగా మార్గమధ్యలో హీరో హోండా ఫ్యాషన్ ప్లస్‌బైక్‌పై ఇద్దరు వచ్చి తనను చాపల బజార్ సులబ్ కాంప్లెక్స్ దగ్గర అడ్డుకొని నోటికి వచ్చిన బూతులు తిడుతూ దాడిచేసి కొట్టడం జరిగిందని తెలిపారు. కాగా, మా ఆఫీసులో పనిచేసే డాటా ఎంట్రీ ఆపరేటర్ అయిన పి. శ్యామ్, అతని తమ్ముడు పి సతీష్ అను ఇద్దరిమీద బాధితుడు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

## బీజేపీ కి 45 ఏళ్ళు పూర్తి

**మండలకేంద్రంలో బీజేపీ జెండా ఆవిష్కర**

**బీజేపీ మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్**

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు పైడాకుల మల్లేష్ అధ్యక్షతన ఆదివారం మండల కేంద్రంలోని 102, 104 బూత్ లలో బూత్ అధ్యక్షులు కన్నెబొయిన నాగరాజు, బుర్ర మహేష్ ఆధ్వర్యంలో బిజెపి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పైడాకుల మల్లేష్ మాట్లాడుతూ.. బిజెపి 46వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, నాయకులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా 45 ఏళ్ల క్రితం బిజెపి ఆవిర్భావ దినోత్సవం రోజున అటల్ బిహారి వాజ్ పేయి “అంధకారం అస్తమిస్తుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుంది“ అని ప్రసంగించారని, 1980లో శ్యాంప్రసాద్ ముఖర్జీ, దిందయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వాని ఆధ్వర్యంలో బీజేపీ అవతరించిందని, అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ.. ఇప్పుడు ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని కొనియాడారు. చారిత్రాత్మక ఉద్యమం ద్వారా బీజేపీ పార్టీ పుట్టిందని, మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి, ఎల్కే అద్వానీ లాంటి నేతలు ప్రజాస్వామ్య భారత్ కోసం పార్టీ స్థాపనకు కృషి చేశారని, దేశానికి సేవ చేయాలని ఆ మహనీయులు స్థాపించిన పార్టీ.. ఇప్పుడు కోట్ల మంది ఆశయాలను నెరవేరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు రాజ్ కుమార్, రవిశంకర్, గిరిబాబు, రాంచరణ్, ధనుష్, శ్రీధర్, రాజేందర్, అజయ్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



జనగామ వార్త

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

## - పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కడియం

**చిల్పూర్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఘనపూర్ మండలంలోని , స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ మరియు చిల్పూర్ మండలం నష్కల్ గ్రామాలలోని రామచంద్ర స్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కల్యాణ వేడుకను తిలకించారు. అనంతరం సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి



తీర్థప్రసాదాలు అందజేశారు. సీతారాముల కళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. దింతో నియోజకవర్గ వ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమాలలోఆలయ కమిటీ సభ్యులు, శ్రీ బుగులు వెంకటేశ్వరా దేవస్థాన చైర్మన్ పోట్లపెల్లి శ్రీధర్ రావు, బెల్లి వెంకన్న, మాజీ సర్పంచ్ స్వప్న వెంకటేష్, మామిడిల లింగ రెడ్డి, పోలాపెల్లి రంజిత్ రెడ్డి, గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం

**నర్మెట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**



శ్రీరామనవమిని పురస్కరించుకొని నర్మెట మండలకేంద్రంతోపాటు వెల్దండ అమ్మాపురం హనుమంతపురం మచ్చుపాడు ఆలయాలలో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఆదివారము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంటపాలను తీర్చిదిద్ది చలువ పందిల్లు వేసి అంగరంగ వైభవంగా కళ్యాణ వేడుకలను నిర్వహించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ చేపట్టారు. కళ్యాణోత్సవానికి వందలాది మంది భక్తులు పాల్గొని రామయ్య కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వైభవంగా రాములోరి కళ్యాణోత్సవం

**పాలకుర్తి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలం వల్మిడి శివారులో రాములు గుట్టపై రామాలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని సుమారు 20వేల మంది దంపతులు కళ్యాణంలో పాల్గొని కనులారా వీక్షించారు. దక్షిణ అయోధ్యగా పిలవబడే వల్మిడిలో రాములోరి కళ్యాణానీ సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు, పండితులు వేదమంత్రాలతో జరిపించారు. పాలకుర్తి, బమ్మెర, గూడూరు గ్రామాల్లో ను శ్రీరామ నవమి పురస్కరించుకొని సీతారాముల స్వామి కళ్యాణ వేడుకలు నిర్వహించారు. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ మంత్రి దయాకర్ రావు స్వామి వార్లలను దర్శించుకున్నారు. మహాఅన్నదానం సందర్భంగా టెంటు కూలడంతో పలువురు భక్తులకు గాయాలయ్యాయి.

## వాడవాడలా ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**బచ్చన్నపేట, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

శ్రీరామనవమి వేడుకలు ఆదివారం వాడవాడలా ఘనంగా ప్రారంభమయ్యాయి. నవమి నుంచి పౌర్ణమి వరకు వివిధ గ్రామాల్లో ఈ ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కల్యాణం, రామ పట్టాభి షేకం తదితర కార్యక్రమాలను కమనీయంగా నిర్వహించారు.శ్రీరామనవమి పర్వదినం వేడుకలను మండలంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కట్కూర్, బండనాగారం, కొన్నె, మనసాన్ పల్లి, రామచంద్రపురం, చిన్నరామచర్ల, ఎర్రగుడెం తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కళ్యాణ వేడుకలను తిలకించారు. భక్తులు కట్నకానుకలతో పాటు ఒడిబియ్యం సీతారామ కళ్యాణం లో సమర్పించారు. అనంతరం అన్ని గ్రామాల్లోని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆలయాలు శ్రీరామనామ స్మరణలతో మార్మోగింది.



## ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం

**జనగామ టౌన్, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**



జనగామ పట్టణంలోని 14వ వార్డు అంబేడ్కర్‌నగర్‌లో శ్రీ ఆంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. అదేవిధంగా సాయంత్రం శ్రీ సీతారాముల ఉత్సవ మూర్తుల (రథ) శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు వడ్డాలపు రాజేందర్, మాధవ్ కుమార్,అన్నం వాసు, రాము, రాజు, అన్నం సత్యపాల్ (సి.సి.టూ అడిషనల్ కలెక్టర్), జగదీష్, సందీప్, హరీష్, శ్యామ్, మహేష్, నరేష్, భాస్కర్, నరేందర్, శివ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక కళ్యాం రోడ్ లోని భక్త మార్కండేయ స్వామి ఆలయంలో పూజారి మేడారం రవి ఆధ్వర్యంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు అదేవిధంగా జనగామ పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉన్న బాలాజీ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత వైభవంగా జరిగింది. పూజారి ప్రసాద్ శర్మ ఈ వేడుక కార్యాన్ని శ్రీరాముని గొప్పతనాన్ని వివరించి కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో లగిశెట్టి పద్మావతి కృష్ణమూర్తి ,దూడల శోభారాణిరమేష్, బెలిదె స్వప్న శ్రీధర్ గుప్తా, మోటె రేణుక శ్రీనివాస్ ,దోసపాటి శ్రీలక్ష్మి శ్రీనివాస్, గొరిగె శోభనసంతోష్ దంపతులు పాల్గొనగా, శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణ దాత మెరుగు సుధాకర్ సుజాత భక్తులకు అన్నప్రసాదాలను అందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దూడల రమేష్, శ్రీధర్ గుప్తా ,మోటె శ్రీనివాస్, దోసపాటి శ్రీనివాస్, పెండ్లి సత్తిరెడ్డి ,పిట్టల గణేష్, ఎనగందుల సత్యనారాయణ, గొల్లపల్లి వెంకటరత్నం, నూడి సత్యనారాయణ, గొరిగె అయిలయ్య ,నర్మెట కృష్ణ, మాదారం సత్యనారాయణ, ,మంగ శంకర్ ,నరసింహారావు, దూడల శోభారాణి, బొడ్డు లక్ష్మీ, దోసపాటి శ్రీలక్ష్మీ, లోనే మంజుల, కల్పన, రేణుక, భాగ్యలక్ష్మి, టి. విజయ, మంగ మమత, సునీత, ఆలేటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామ నవమి

**తరిగొప్పుల, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**

తరిగొప్పుల మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి పురస్కరించుకొని ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు . మండల కేంద్రంలో భక్తాంజనేయ ఆలయ అర్చకులు బ్రుంగిమఠం పరమేశ్వరయ్య ఆధ్వర్యంలో శాస్త్రోక్త ప్రకారంగా పండితులు చెప్పాల సతీష్ శర్మ, బృంగి మఠం శివాజీ కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తదనంతరం భక్త కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు భక్తులకు అందించారు. గ్రామ గ్రామంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా రాములోరి కళ్యాణం

**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**



రఘునాథపల్లి గ్రామశివారులో ఉన్న దొడ్డిగుట్ట దేవునిలొద్ది వద్ద రాళ్లల్లో వెలిసిన రాములోరి కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా శ్రీఅయోధ్య రామస్వామి దేవాలయంలో 106వ వార్షిక సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన ధర్మకర్తలు పాశం నిరంజన్, దయాకర్, రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పిండిప్రోలు శ్రీనివాసశర్మ వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి బాలకిషన్ గౌడ్ దంపతులు సీతారాముల కళ్యాణానికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు, రఘునాథపల్లికి చెందిన విద్యుత్తు కార్మికుల సంఘం రాష్ట్ర నాయకుడు నీలం బలేష్‌వనమాల దంపతులు పుస్తెమట్టెలు సమర్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో భక్తులకోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో రాములోరి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి సుమారు రెండు వేల మంది తరలి వచ్చారు. దొడ్డిగుట్ట దేవునిలొద్ది పరిసరాలు జైశ్రీరామ్, జైజై శ్రీరామ్ అంటూ భక్తులు చేసిన నినాదాలతో మారుమోగాయి. కళ్యాణ మహోత్సవం అనంతరం సుమారు రెండు వేల మందికి మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తాజా మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, మాజీ సర్పంచ్ మహ్మద్ సఫియాబేగం బాషుమియా, పోకల శివకుమార్, గాదె మహేందర్ రెడ్డి, యాద రాములు, కూరెళ్ల పెద్దఉపేందర్, నీలయువరాజ్, పేర్నె రవి, హజ్మత్, దీప తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో "శ్రీరామనవమి"పర్వదినం సందర్భంగా శ్రీ వెంకటేశ్వరాలయం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెర్వారం ఇందిరా, పొన్నాల రామ్మోహన్, మంగు కమలాకర్, నాగుల నర్సయ్య, వేణుమాధవ్, ముప్పిడి శ్రీధర్, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రఘునాథపల్లి, ఏప్రిల్ 6 (ప్రభాతవార్త) :**



భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రఘునాథపల్లి మండల కేంద్రంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల అధ్యక్షులు పుప్పాల వేణుకుమార్ జెండ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మంద వెంకటేశం యాదవ్,సీనియర్ నాయకులు కావటి ముత్యాలు,కల్వగూరి ప్రభాకర్, మర్యాల వెంకట్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు సల్ల వాసుదేవ రెడ్డి, దైతల రంజిత్, సీనియర్ నాయకులు వల్లపు తిరుమల్ ప్రసాద్, ఉడుత రంజిత్,కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు తోట మహేష్,ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు చెవ్వ రాజు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బోళ్ళ అఖిల్, అశోక్,నాగరాజు,రాజు, రాజ్ కుమార్,అశోక్, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# అంబరాన్నంటిన జానకిరాముల కళ్యాణ వేడుకలు

నర్సంపేట, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు మండలాల్లో, గ్రామాల్లో సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు ఆయా నిర్వాహకులచే, భక్తులచే అంబరాన్ని అంటేలా అంగరంగ వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో భాగంగా నర్సంపేట పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో వేదపండితులు అయినవోలు కృష్ణమూర్తిశాస్త్రిచే వాసవి యువజన సంఘం అధ్యక్షులు గర్రెపల్లి శ్రీనివాస్, కార్యదర్శి బావం విజయ్‌లు సీతారాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శింగిరికొండ మాధవశంకర్, పబ్బ రమేష్, వంగేటి గోవర్ధన్, వేముల రాజు, బ్రాహ్మణపల్లి సుమన్, నాగమల్ల కృష్ణమూర్తి, రాయపూడి హరికృష్ణ, గర్రెపల్లి కృష్ణమూర్తి, మాదారపు చంద్రశేఖర్, చకిలం కృష్ణమూర్తి, దొడ్డ రవీందర్, శ్రీరామ ఈశ్వరయ్య, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**అభయాంజనేయస్వామి దేవాలయంలో....:** పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్– రజినిగుప్తలు అభయాంజనేయస్వామి దేవాలయం నందు శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణ వేడుకలను వేదపండితులు నిశాంత్‌శర్మ



మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొద్దుల దివాకర్ –త్రివేణి, చింతల కమలాకర్‌రెడ్డి, కందికొండ తిరుపతి, అప్పల కుమారస్వామి, దొడ్డ రవీందర్‌గుప్తా, దేవునూరి అంజయ్య, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, వజినపల్లి వెంకటేశ్వర్లు, శారద, ఇరుకుల్ల వీరలింగం, పిన్న రామనాథం, సింగిరికొండ వేణుగోపాల్, అనంతుల రామనారాయణ, పాలకుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....:** సీతారాముల కళ్యాణ వేడుకలు నెక్కొండ మండలంలోని బొల్లికొండ గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిసిసి సభ్యులు సొంటిరెడ్డిరంజిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రవుల హరీష్‌రెడ్డిలు హాజరై రాములవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లి వెంకటసుబ్బారెడ్డి, ఈదునూరి సాయికృష్ణ, కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, మూసిన శ్రీనివాస్, మెట్టు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....:** మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండలంలోని తిమ్మంపేట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో నాచినపల్లి సీతారామచంద్రస్వామి ఆలయంలో ముద్దునూరు అంజనేయస్వామి ఆలయం, కేశవపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతమ్మవారికి పట్టువస్త్రాలు, శ్రీరామునికి పట్టువస్త్రాలు తెచ్చి సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

ఖానాపురం, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)

శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో చిన్నా గ్రామం పెద్ద గ్రామం అనే తేడా లేకుండా రాములవారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి ఆధ్వర్యంలో సీతారాములకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ కళ్యాణానికి భక్తులందరు పెద్దమొత్తంలో హాజరై కన్నుల పండుగగా తిలకించారు. కళ్యాణానికి మండలంలోని అన్ని ఆలయాలను మామిడి తోరణాలతో కళ్యాణ మండపాలను ప్రత్యేక అలంకరణలు చేశారు. రాములోరి కళ్యాణాన్ని మండలంలోని చిన్నా పెద్దా అనే తేడాలేకుండా హాజరయ్యారు. మండల కేంద్రంలోని ఆలయంతో పాటు కొత్తూరు రంగాపురం,



రాగంపేట, బుదరావుపేట, అశోక్‌నగర్ గ్రామాల్లోని ఆలయాల్లో రాములోరి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

**-రాములవారి కళ్యాణానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే పెద్ది....**

సీతారాముల కళ్యాణానికి మండలంలోని రంగాపురం, కొత్తూరు, మండల కేంద్రంలోని ఆలయాల్లో జరుగుతున్న కళ్యాణ మహోత్సవాలకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముని దయవల్ల నియోజకవర్గ ప్రజలందరు పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ఆ శ్రీరామున్ని కోరుకున్నట్లు పెద్ది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓడిసిఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# ఔట్‌సోర్సింగ్ కార్మికులకు విధులోకి తీసుకోవాలి

నర్సంపేట, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)

నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో గత 20 సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తున్న 15మంది ఔట్సోరింగ్ ఉద్యోగులను జిల్లా ఆసుపత్రిలో విధులను నిర్వర్తించుటకు తీసుకోవాలని బీఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గొనె యువరాజు అన్నారు. గత 20 సంవత్సరాల నుండి సిహెచ్‌సి ఏరియా ఆసుపత్రిలో వైద్య విధాన పరిషత్ పరిధిలో ఏఎన్ఎం, ఎల్‌టిఎల్ఈ, డిఆర్‌ఏ, ఎంఎన్‌వో, జెఎస్‌డబ్ల్యూ, ఎస్‌జి, పీసీసీ, ఈసీజీ, తదితర విభాగాల్లో అమ్మ ఏజెన్సీ కింద పనిచేస్తూ విధులు నిర్వర్తిస్తూ వచ్చే చాలాచాలని జీతాలతో కుటుంబాలను గడిపారని ఇప్పుడు జిల్లా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ అయి మెడికల్ కళాశాలగా రూపుదిద్దుకున్న తర్వాత మెడికల్ కళాశాల, జిల్లా ఆసుపత్రిలో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సుమారు 150కి పైగా



కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్, పోస్టులు కూడా మంజూరయ్యాయి. అట్టి పోస్టుల్లోకి సీనియారిటీ ప్రకారం వీరిని తీసుకోకుండా మీ ఏజెన్సీ రెన్యూవల్ సమయము అయినపోయిందనే నెపంతో, మీ ఏజెన్సీ జిల్లా ఆసుపత్రి పరిధిలోకి రాదని విధుల నుండి తొలగించడం అన్యాయమని ఒకవైపు వైద్య విధాన పరిషత్‌లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అప్‌గ్రేడ్ అయిన జిల్లా ఆసుపత్రిలో వీరిని కొనసాగించాలని, జీవో 45, 2022 సంవత్సరంలోనే మెడికల్ కమీషనర్ ఉత్తర్వులు జారీచేసిన రాజకీయ ఒత్తిడితో ఆ జీవోను పట్టించుకోవడం లేదని ఫలితంగా ఇప్పుడు కార్మిక కుటుంబాలు రోడ్డున పడాల్సిన పరిస్థితి వచ్చిందని, కొత్తగా మంజూరైన 150 పోస్టులలో ఏజెన్సీ వారు పార్శకంగా నియమకాలను చేపట్టకుండా తమకు అనుకూలంగా ఉన్నవారిని రాజకీయ ఒత్తిడితో అవినీతికి పాల్పడుతున్న ఆరోపణలు ఉన్నాయని పాత 15మందిని కొనసాగిస్తే వారికి వచ్చే ముడుపులు, రావని దురుద్దేశంతో వారిని తొలగించడం అన్యాయమని అన్నారు. జిల్లా కలెక్టర్ డీఎంఈ స్పందించి చొరవ చూపి వారికి న్యాయం జరిగే విధంగా చూడాలని వారికి అండగా బిఆర్‌టియు జిల్లా కమిటి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌టియు జిల్లా నాయకులు కొల్లూరి లక్ష్మీనారాయణ, రుద్రారపు పూడయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కార గ్రహీతకు సన్మానం

నెక్కొండ, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)



నెక్కొండకు చెందిన ప్రముఖ వేద జ్యోతిష వాస్తు పండితులు బోరుపల్లి శ్రవణ శాస్త్రికి మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో ఆదివారం స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్తులు, భక్తులు సంయుక్తంగా సన్మానించారు. విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కార గ్రహీత, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు, జ్యోతిష వాస్తు బ్రాహ్మణపల్లి శ్రవణ్‌శాస్త్రిని సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో వేద జ్యోతిష వాస్తు రంగాలలో ఆయన అందిస్తున్న సేవలను కొనియాడారు. ఆలయ అర్చకులు గోపాలకృష్ణమూర్తి, వేద పండితులు నిఖిల్‌శర్మ, ఆలయ కమిటి చైర్మన్ కనపర్తి రమేష్, కోశాధికారి తాటిపర్తి అంజన్‌రెడ్డి, పెల్లం కిషన్‌రెడ్డి, బ ఒల్ల చంద్రమౌళి, దొంగల వేణు, బొల్ల శివకుమార్, తాటిపర్తి నాగేంద్రమ్మ, కాసు మల్లికార్జున్‌రెడ్డి, మనుబోతుల రమణారెడ్డి, సార సాంబశివుడు పోతుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మహిళలకు ఆర్థిక చేయూత

**-మండల అధ్యక్షుడు గోపాల్‌నాయక్**

చెన్నారావుపేట, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)



కాంగ్రెస్ భుత్వం ద్వారానే మహిళలకు ఆర్థిక చేయూత లభిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకి ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మన మండల మహిళా సంఘాల సమాఖ్యలకు ఒక కోటి 77 లక్షలపైచిలుకు మొత్తాన్ని మంజూరు చేసిందన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని ఆరు మండలాల మహిళలకు అరుదైన అవకాశం ఇచ్చిందని అన్నారు. నేడు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. మహిళల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ మహిళలు ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యమన్నారు. నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలిపి నియోజకవర్గ వ్యాప్తంగా మహిళల గౌరవంగా ఉంచుతామన్నారు. దశల వారిగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాగా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి మహిళలు మండల నాయకులు కార్యకర్తలు తరలిరావాలన్నారు.

## తొగర్రాయి గ్రామంలో చలివేంద్రం ప్రారంభం

దుగ్గొండి, ఏప్రిల్ 6, (ప్రభాతవార్త)



మండలంలోని తొగర్రాయి గ్రామంలో ఆదివారం బాలవికాస ఆధ్వర్యంలో చలి వేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలవికాస కోఆర్డినేటర్ లలిత మట్లాడుతూ వేసవిలో బాటసారులు ఇబ్బందులు పడకుండా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రమును ప్రారంభిస్తు న్నామన్నారు. బాలవికాస ప్రజలను అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొరె లక్ష్మి, బాలవికాస ప్రతినిధులు దేవేంద్ర, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త

# కమనీయం శ్రీ సీతారామ కళ్యాణం

*భూపాలపల్లి, ఎప్రిల్06, ప్రభాతవార్త*

భూపాలపల్లి పట్టణంలోని సుబాస్‌కాలనీ రామాలయంలో శ్రీరామనవమి పర్వదినంను పురస్కరించుకొని శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంకు భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి, డీఎస్పీ సంపత్‌రావు దంపతులు కళ్యాణ మహోత్సవంకు హాజరయ్యారు. అంతకుముందు ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావుకు ఆలయ కమిటీ నిర్వాహకులు , అర్చకులు పూర్ణకుంభంతో వేదమంత్రోచ్చరణల మధ్య ఘన స్వాగతం పలికారు. మొదటగా ఆలయంలో రూ. 20 లక్షల సిడిపి నిధులతో కల్చరల్ హాల్‌కు మరమ్మతు పనులు పూర్తి కాగా ప్రారంభించారు. లోక కళ్యాణం కోసం ఎన్నో త్యాగాల కు ఓర్చిన సీతారాముల ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమం



అత్యంత వైభవంగా జరుగగా అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదంలతో పాటు మహా అన్నదానంను నిర్వహించారు. అత్యంత వైభవంగా కళ్యాణ మహోత్సవ కార్యక్రమంను నిర్వహించగా భూపాలపల్లి బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నం యుగేందర్, ముంద్రాతి రఘుపతి దంపతులు హాజరై పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరు కాగా సింగరేణి ప్రాజెక్టు ఆఫీసర్ కృష్ణప్రసాద్, ఆలయ కమిటీ మెంబర్‌లు మచ్చ సారయ్య, వంగాల మోహనాచారి, కూచన కిషన్ ప్రసాద్, ఆకునూరి గణేష్, బేతి పృద్వీరాజ్, ఆసరి భాస్కర్, భక్తులు తదితరులు పాల్గోన్నారు.

**పలు ఆలయాల్లో కళ్యాణ మహోత్సవం....**

శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం జయశంకర్ భూపాలపల్లి పట్టణంతో పాటు, ఇతర మండల కేంద్రాల్లో గల పలు ఆలయాల్లో ఆలయ కమిటీల ఆద్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చతుర్రూప అయ్యప్పస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కుదురుపాక క్రిష్ణమాచార్యులు, శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఆలయ అర్చకులు డింగరి లక్ష్మినర్సింహాచార్యులు కళ్యాణ మహోత్సవ కార్యక్రమంను నిర్వహించారు. గోర్లవీడులోని శ్రీధాశరధీ రామమందిరంలో ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు కళ్యాణ కార్యక్రమంను చేపట్టారు.

## చిట్యాల లో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చిట్యాల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :*



మండల కేంద్రంలో నీ అంబేద్కర్ సెంటర్ లో బిజెపి మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నా రు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ హాజరై మాట్లాడారు. 1951 లో భారతీయ జన సంఘ రూపంలో ఆవిర్భవించిన బిజెపి పార్టీ 1980లో భారతీయ జనతా పార్టీగా రూపాంతరం చెందిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలో అధికారాన్ని బిజెపి పార్టీ కైవసం చేసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ రానున్న కాలంలో అధికారం చేపట్టడం ఖాయమని జోష్యం చెప్పారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, సీనియర్ నాయకుడు చెక్క నరసయ్య, ఉండా సురేష్, మండల ఉపాధ్యక్షుడు పెరుమాండ్ల రాజు, కార్యదర్శి నల్ల శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు మహేష్, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వల్లాల ప్రవీణ్, మండల అధికార ప్రతినిధి రావుల రాకేష్, నాయకులు గుర్రపు రవి, శ్రావణ్, శివ, రాజు పాల్గొన్నారు.

## బీజేపీ ఆద్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*భూపాలపల్లి, ఎప్రిల్06, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అద్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నిషిధర్‌రెడ్డి పార్టీ పతాకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ 45వ వ్యవస్థాపక దినోత్సవంను నిర్వహించుకోవటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పాయి నేతృత్వంలో 1980 ఎప్రిల్ 6న బీజేపీ ఆవిర్భావం జరిగిందని, 44 సంవత్సరాల పాటు సాగిన ప్రయాణంలో ఎన్నో విజయాలను సాధించామని, ఇందులో కార్యకర్తల కృషి ఎంతో ఉందన్నారు. ఈ రోజు కేంద్రంతో పాటు పలు రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉన్నదంటే అది కార్యకర్తల త్యాగాల పోరాటాల ఫలితమని కొనియాడారు. బీజేపిని ఈ స్థాయికి తీసుకువచ్చేందుకు కృషిచేసిన ప్రతి కార్యకర్తకు వందనాలు అర్పించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ సుపరిపాలన అందిస్తున్నారని, ఆయన నేతృత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు జన్నే మొగిలి, బట్టు రవి, లింగంపల్లి ప్రసాదరావు, సయ్యద్ గాలిఫ్, దొంగల రాజేందర్, దాసరి తిరుపతిరెడ్డి, పెండ్యాల రాజు, వేణురావు, రవీందర్, రాకేష్‌రెడ్డి, మునీందర్, విప్లవరెడ్డి, దేవేందర్, కంబాల రాజయ్య, రాజునాయక్, శంకర్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్‌రావు జయంతి

*భూపాలపల్లి, ఎప్రిల్06, ప్రభాతవార్త*



బడుగు బలహీన ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రావు 118వ జయంతి వేడుకలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు జగ్జీవన్‌రావు చిత్ర పటానికి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ గడిపే చక్రపాణి, అసోసియేషన్ సీనియర్ నాయకులు ఎంవిరావు తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల శ్రీనివాస్, కొచ్చేర్ల రవికుమార్, ఓరం లక్ష్మణ్, దాసారపు సంజీవ్ తదితరులు పాల్గోన్నారు.

## అంగరంగవైభవంగా శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ పున:నిర్మాణం

**-అత్యంత వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం, భక్తులకు మహాఅన్నదానం**

*గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త:*

మండల పరిధి సీతంపేట గ్రామంలో గత20సంవత్సరాలుగా నిత్యం దూపదీప నైవేద్యాలతో పూజలందుకుంటున్న శ్రీసీతారాముల ఆలయం ఇదేగ్రామానికి చెందిన వూరుకొండ శ్రీనివాస్ విజయశ్రీ దంపతుల సహాయ సహకారాలతో అత్యంత వైభవంగా ఆలయం పున: నిర్మాణం దశావతార కళ్యాణమండపం, నిర్మాణం పూర్తిచేసుకుంది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురష్కరించుకొని ఆదివారం గ్రామస్తులు, గ్రామపెద్దలు, ఆలయ పున:నిర్మాణ దాతల సహాకారంతో ఆలయాన్ని పూలమాలలతో వైభవంగా అలంకరించి, ఆలయ అర్చకులు తిరునగిరి యాదగిరి స్వామి బృందం స్వామివారికి అమ్మవారికి వేదమంత్రాలతో అభిషేకాలు జరిపించి పూలమాలలతో ఘనంగా అలంకరంచి అత్యంత వైభవంగా అలంకరించిన కళ్యాణ మండపంలో సన్నాయి మేళతాళాలు, వేదమంత్రోత్సరణాల నడుమ ఉత్సవ విగ్రహాలను వేంచేపుచేశారు. కళ్యాణతంతులో దాత వూరుకొండ శ్రీనివాసరావు విజయశ్రీ దంపతులు, వూరుకొండ నరసింహారావు ఉమా దంపతులు, బుడిగ వెంకటేశ్వరావు అనిత, బుడిగ మురళి శ్రీదేవి, మేడ గోపాల్ ప్రియాంక, గండు సతీష్, జ్యోతిర్మయి, దుర్గారావు, సరిత, చంద్రశేఖరెడ్డి, లక్ష్మీప్రసన్న, పగడాల అచ్యుతానందం భాగ్యమ్మ, తదితరులు పీటల మీదకూర్చోని స్వామివారికి, అమ్మవారలకు పట్టువస్త్రాలు, తలంబ్రాలు, పూలు, పండ్లు, కుంకుమ, పసుపు, గంధం, తులసీమాలలు సమర్పించారు. ఆలయఅర్చకులు తిరునగిరి యాదగిరి స్వామి బృందం వేధమంత్రోత్సరణాలతో కన్యాదానం, జిలకరబెల్లం ఘట్టాలను, కళ్యాణం తంతు కమనీయంగా భక్తులు రెండుకళ్ళు సరిపోని తీరులో తనివితీర చూడముచ్చటగా నిర్వహించారు. జైశ్రీరాం.. జైశ్రీరాం..భక్తుల నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం ఆలయ ఆవరణంలో మహాఅన్నదానం నిర్వహించగా సుమారు రెండువేల మంది భక్తులు సద్వినియోగం చేసుకున్నారు. కళ్యాణతంతులో గ్రామస్తులు, గ్రామపెద్దలు, యువత, పిల్లలు, అత్యధికంగా మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## కనుల పండువగా శ్రీసీతారామచంద్రస్వామి కళ్యాణం

*గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త:*



లోకరక్షణ కొరకు ఎన్నో అవతారాలు ఎత్తిన యుగ పురుషుడు, జగదబి రాముడు శ్రీశ్రీశ్రీ కోదండ సీతారామచంద్రస్వామి కళ్యాణం మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడలా సన్నాయి, మేళతా ళాలు, వేదపండితుల వేదమంత్రోత్సరణాల నడుమ కళ్యాణం కమనీయంగా, కనులార వీక్షించడానికి రెండు కళ్ళుసరిపోని రీతిలో చూడముచ్చటగా కళ్యాణం జరిపించారు. మండలంలో జీవంచిపల్లి, సీతంపేట, చిన్నికిష్టాపురం గ్రామాలలో సంబందిత రామాలయాల్లో కల్యాణం భక్తిశ్రద్ధలతో కమనీయంగా జరిపించి భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. మండల కేంద్రంలోని పుట్టకోట బజారులోని శ్రీశ్రీశ్రీకోదండరామచంద్రస్వామి ఆలయ ఆవరణంలో కోటేష్ దంపతులు పట్టువస్త్రాలు సమర్పించి పీటలమీద కూర్చోగా అర్చకులు కాండూరి లక్ష్మినారాయణ చార్యులు కళ్యాణతంతు నిర్వహించారు. శ్రీవేటవెంకటేశ్వరస్వామి ఆలయంలో పర్చూరి కుటుంబరావు, కనకమ్మ దంపతులు పీటలమీద కూర్చోగా అర్చకులు రామాయణం గోవిందాచార్యులు కళ్యాణతంతు నిర్వహించారు. శ్రీరామదండు108 కమిటి, గణేష్‌యువసేనా కమిటి, వర్తకుల సంఘం ఆద్వర్యంలో వర్తకసంఘ భవన్‌లో నిర్వహించిన శ్రీసీతారాముడి కళ్యాణ ఘట్టంలో అత్తులూరి సత్యనారాయణ రమాదేవి, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు స్వామి,అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించి పీటల మీదకూర్చోగా అర్చకులు చిదంబరంస్వామి, భరత్‌స్వామి కళ్యాణతంతు కమనీయం నిర్వహించారు. అంబేద్కర్ నగర్‌లోని శ్రీసీతారామలయంలో అర్చకులు కాండూరి లక్ష్మినారాయణ చార్యులు కళ్యాణతంతు నిర్వహించారు. అనంతరం భక్తులు తీర్థ ప్రసాదాలు, పానకం స్వీకరించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొని జైశ్రీరాం.. జైశ్రీరాం భక్తుల నామస్మరణాలతో ఆలయ ఆవరణాలు మారుమ్రోగాయి.

మహబూబాబాద్ వార్త

# ఘనంగా రాములోరి కళ్యాణం

**-రామనామ స్మరణతో మర్మోగిన మానుకోట**

**-పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు**



మహబూబాబాద్ బ్యూరో,ఏప్రిల్6,(ప్రభాతవార్త):

శ్రీరామనవమి వేడుకను పురస్కరించుకొని ఆదివారం జిల్లాకేంద్రంలో పలు ఆలయాల్లో సీతారామచంద్రస్వామిల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో జరిగిన కళ్యాణ వేడుకలో మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ దంపతులు, జిల్లా డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డిలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళినాయక్-ఉమ దంపతులు సీతారామచంద్రస్వాములకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ వేద పండితులు మంత్రోచ్చరణల నడుమ సీతారాములు కళ్యాణం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఇంటర్ విద్యార్థులతో బోర్డు చెలగాటం

కురవి,ఏప్రిల్6,(ప్రభాతవార్త):



ఇంటర్మీడియెట్ విద్యార్థులతో తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు హడావిడిగా మూల్యాంకనం చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబసు మండిపడ్డారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఒక్కో అధ్యాపకుడు 30జవాబు పత్రాలు దిద్దాల్సి ఉండగా 45 నుండి 60పేపర్ల వరకు మూల్యాంకనం చేస్తున్నారని దీంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి గతంలో జరిగిన పొరపాట్లు జరుగకుండా ఇంటర్మీడియెట్ మూల్యంకనాన్ని పకడ్బందీగా నిర్వహించేలా చూడాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని, ఇంటర్ బోర్డును ముట్టడిస్తామని హెచ్చరించారు.

## కమిషనర్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలి

కురవి,ఏప్రిల్6,(ప్రభాతవార్త):



పెండింగ్‌లో ఉన్న 219కోట్ల ట్రైకార్ రుణాలివ్వాలని కోరుతూ నేడు చేపట్టిన గిరిజన కమిషన్ కార్యాలయ ముట్టడిని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం హడావిడిగా ప్రారంభించడం వలన ట్రైకార్ సంస్థ పూర్తిగా నిర్వీర్యం అవుతుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. గతంలో అనేక మంది దరఖాస్తు చేసుకోగా అవన్ని పెండింగ్‌లో ఉన్నాయని ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకుందామంటే గతంలోనే దరఖాస్తు చేసుకున్నట్లు, రుణాలు తీసుకున్నట్లు చూపిస్తూ ఆన్‌లైన్‌లో తిరస్కరణకు గురవుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రైకార్ సంస్థలో పెండింగ్‌లో ఉన్న 219కోట్ల రుణాలను తక్షణం విడుదల చేసి లబ్దిదారుల ఖతాలో జమచేయాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

మహబూబాబాద్ టౌన్,ఏప్రిల్6,(ప్రభాతవార్త):


మహబూబాబాద్ పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో టవర్ వర్క్ జరుగుతున్న నేపథ్యంలో స్థానిక శికార్‌ఖానగడ్డ, సూర్యథియేటర్, ముకుంద థియేటర్, మున్సిపాలిటీ కార్యాలయం, అండర్ బ్రిడ్జి, స్టేషన్ రోడ్, ప్రభుత్వ పాఠశాల, కళాశాల, ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం, ఈద్గాబజార్, హెచ్.పి గ్యాస్ ఆఫీస్ ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని టౌన్-1 ఏఈ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు.

## ఘనంగా రాములోరి కళ్యాణం

**-పూజల్లో పాల్గొన్న మాజీ ఎంపి సురేందర్‌రెడ్డి**

**-డోర్నకల్ ఎమ్మెల్యే రామచందర్‌నాయక్-ప్రమీల దంపతులు**

మరిపెడ,ఏప్రిల్6,(ప్రభాతవార్త):



శ్రీ రామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కళ్యాణ ఉత్సవంలో మాజీ ఎంపి రామసహాయం సురేందర్‌రెడ్డి, డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ దంపతులు పాల్గొని కళ్యాణాన్ని వీక్షించారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణరాముడి ఆశీస్సులతో డోర్నకల్ నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలో నూకల అభినవ్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తాజుద్దీన్, రాంలాల్, అంబరీష, అఫ్జల్, శ్రీపాల్‌రెడ్డి, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీరామనవమి కళ్యాణ ఉత్సవం

కురవి,ఏప్రిల్6,(ప్రభాతవార్త):

శ్రీరామనవమిని పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో రాములోరి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు గణపతి పూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, జాషికధారణ, పాదప్రక్షాలన, యజ్ఞోపవీతం, కన్యాదానం, మాంగళ్యధారణ, తలంబ్రాలు, బ్రహ్మముడి, మంగళహారతులతో స్వామివారి కళ్యాణాన్ని కన్నుల పండుగగా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. మండలంలోని నల్లెల గ్రామంలో నిర్వహించిన కళ్యాణ ఉత్సవంలో మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం - శంకుతల దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించారు. రాములవారి ఆశీస్సులు మండల ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. బండి మల్లయ్య, మార్కెట్ డైరెక్టర్ ఆవుల కందయ్య, ఉప్పలయ్య నారాయణ, వీరేశ్, సుధాకర్, భక్తులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

బయ్యారం,ఏప్రిల్6,(ప్రభాతవార్త):



బయ్యారం మండలకేంద్రంలో సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. శ్రీరామ నామ స్మరణతో బయ్యారం మారుమోగింది. సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన త్రేతాయుగ పురుషుడు రాముని కళ్యాణం సీతాదేవితో బయ్యారం వేదికగా ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి మండలం నుండి నలు మూలల తరలివచ్చి కళ్యాణ వేడుకలను తిలకించారు. ఉదయం 9గంటల నుండి కళ్యాణ క్రతువు ప్రారంభం కాగా 10గంటల సమయానికి సీతారామస్వామిల విగ్రహాలను కళ్యాణ మండపానికి తీసుకొచ్చి వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ రాములవారి కళ్యాణం కన్నుల పండుగగా సాగింది. కళ్యాణానికి మూడు నెలల ముందే గోటితో ఒలచిన తలంబ్రాలను సిద్ధం చేశారు. మధ్యాహ్నం 12.02నిమిషాలకు సుదర్శనాచార్యుల వేద మంత్రాల నడుమ జీలకర బెల్లం అద్ది మంగళ్యధారణ నిర్వహించారు. మండువేసవిలో సైతం జగదభి రాముని కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు కిక్కిరిశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

## జగదాంబ మాత పేరు మీదనే విగ్రహావిష్కరణ చేపట్టాలి

మరిపెడ,ఏప్రిల్6,(ప్రభాతవార్త):



మండలకేంద్రంలోని మాకుల వెంకటేశ్వరస్వామి ఆలయంలో బాబు సింగ్ బావ, మేరామా మేరి మా యారియాగా మార్చాలని లైవ్ స్టేట్ చీఫ్ కోఆర్డినేటర్ రమేష్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆర్అండ్‌బి అతిథిగృహం ఎదుట మేరా మా ఏడియాల పేర్లను మార్చడాన్ని నిరసిస్తూ శాంతియుత ధర్నా, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పూర్వకాలం నుండి బావ్‌సింగ్ బావ మీ దాడి పేర్లు కొనసాగిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ది కోసం వెంకటేశ్వరస్వామి, మారెమ్మతల్లిగా పేర్లను మార్చడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి యదావిధిగా పాతపేర్లనే కొనసాగించాలని లేనియెడల లంబాడి ఐక్యవేదిక సభ్యులందరు ఏకమై నిరాహార దీక్ష చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ నిరసనలో అభినాయక్, విజయ్‌కాంత్, రవినాయక్, కుమార్, ప్రవీణ్‌నాయక్, నగేష్, నరేష్‌నాయక్, దేవేందర్‌నాయక్, రెడ్డినాయక్, మోహన్‌నాయక్, బాసునాయక్, లింగనాయక్, బోడియానాయక్, బిచ్చ, ప్రభాకర్, నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమనేత ఆదర్శప్రాయుడు వెంకటేశ్వర్లు

గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త):

బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన ప్రజా ఉద్యమనేత ఆదర్శప్రాయుడు కట్టెబోయిన వెంకటేశ్వర్లు అని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. వెంకటేశ్వర్లు 20వ వర్ధంతి సందర్భంగా మండల పరిధి మద్దివంచ గ్రామంలోని స్థూపంవద్ద సీనియర్ నాయకులు యాకూబ్ జెండాను ఆవిష్కరించగా, ఇల్లుటూరి వెంకన్న, చౌకబిక్షం స్థూపంపై పూలమాలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటు ప్రజాసమస్యలను పరిష్కరించిన అమరజీవి వెంకటేశ్వర్లు అనిఅన్నారు. కమ్యూనిస్టు ఉద్యమాలలో క్రియాశీలకంగా పోషిస్తు కొన ఊపిరిఉన్నంత వరకు పార్టీ బలోపేతానికి కృషి చేశారని కొనియాడారు. పార్టీ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, మండల సహాయకార్యదర్శి రాగంరమేష్, శాఖాకార్యదర్శి దూపాటి జనార్ధన్, సినియర్ నాయకులు కట్టెబోయిన భిక్షమయ్య, ఇల్లుటూరి వెంకన్న, గుగులోత్ భీమ్లా, లావుడ్య భీముడు, ధరావత్ వీరన్న, రాగంబాబు, రాగంరాము, గుగులోత్ సక్రు, పెద్దయాకూబ్, దాదేమియా, పున్నం వెంకన్న, చౌకాల భిక్షం, తదితరులున్నారు.

# రాములోరి కళ్యాణం రమణీయం

## నెల్లికుదురు మండల వ్యాప్తంగా ఘనంగా శ్రీరామనవమి

### ప్రత్యేక పూజలు చేసిన గేల్ చీఫ్ మేనేజర్,ఎస్పై దంపతులు

నెల్లికుదురు,నప్రభాతవార్త

రాములోరి కళ్యాణం మండల వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగింది. భక్తుల ప్రత్యేక పూజలతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని నెల్లికుదురు, మదనతుర్తి, మునిగలవీడు, శ్రీరామగిరి, వెంకటాపురం, రాజులకొత్తపల్లి, తారసింగ్ భావి తండ, నైనాల, పార్వతమ్మ గూడెం వివిధ ఆలయాల్లో రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయాల్లో పెద్ద ఎత్తున భక్తులు



హాజరై పూజలు గావించారు. ఈ సందర్భంగా రాజన్న నాయక్, ఇరిగేషన్ శంకర్ నాయక్, ఎస్పై చిర్ర రమేష్ బాబు తో కలిసి మాట్లాడుతూ... తారసింగ్ బావి తండాలో గత రెండు దశాబ్దాల కాలంగా ఆంజనేయస్వామి ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇక్కట్లు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కళ్యాణం కోసం అమెరికా నుండి...శ్రీరామనవమి శ్రీరాముని కళ్యాణం నిర్వహించేందుకు అమెరికా నుండి నేరుగా అర్చకులు పవన్ కుమార్ ఆచార్యులు ఆలయానికి చేరుకొని వారి చేతుల మీదుగా పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎస్పై చిర్ర రమేష్ బాబు దంపతులు చేరుకుని పూజలు చేశారు. ఆలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో మానుకోట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదళ్ల యాదవ రెడ్డి, షామీర్ పేట ఎంపీడీవో మమత భాయ్, ఆలయాల ప్రధాన అర్చకులు వెలకూచి వెంకన్న, ప్రకాష్ శాస్త్రి, కపిలవాయి కృష్ణమూర్తి, యోగేంద్ర చార్యులు, ఆలయ, ఉత్సవ కమిటీ నిర్వాకులు వలబోజు వెంకటేశ్వర్లు, కొమ్ము అనిల్, మంగి మల్లయ్య, కొప్పు శ్రీనివాస్, నల్లని పాపారావు, నవీన్ రావు, ఇందుభారతి, తిప్పతూరి రాజు, ఆధురి కళాధర్, గొల్లపల్లి యాదగిరి, గంజి గోవ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్బవ దినోత్సవ వేడుకలు

తొర్రూరు,ఏప్రిల్ 06,ప్రభాతవార్త



బిజెపి పార్టీ 46వ ఆవిర్భవ వేడుకలను పట్టణ కేంద్రంలో ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. బిజెపి పార్టీ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపి అని అన్నారు. జాతీయవాద భావాలు, జాతీయ సమైక్యత పట్ల నిబద్ధత, ప్రగతిశీల దృక్పథం ప్రజాస్వామ్య పద్ధతులతో లౌకిక వాదాన్ని అలంబనంగా చేసుకుని రాజ్యాంగ స్ఫూర్తిని అండగా మలుచుకొని విలువలతో కూడిన రాజకీయాతో సువరిపాలన అందిస్తుందన్నారు. ప్రోగ్రాం కన్వీనర్ జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమన్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ పల్లెకుమార్, ఎస్సీ మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ అలిసేరి రవిబాబు, మహిళా మోర్చా అధ్యక్షురాలు దూకుంట్ల విజయ, ప్రోగ్రాం కో కన్వీనర్ జలగం రవి, మండల నాయకులు గద్దల శేఖర్, గట్ల భారత్, బిజెవైఎం అధ్యక్షుడు శీలం శ్రీనాథ్, ఔట్రిచ్ కన్వీనర్ నూకల నవీన్, గంధం రాజు, తూర్పాటి సాయి, ముకేష్, పాపుశేటి సంతోష్, శివకుమార్, శ్రీనివాసచారి, గంధం రాజు, చలపతి రాజు, నడిగడ్డ సందీప్, హరీష్, సునీల్, సుస్మిత్, శోభ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాములు కళ్యాణ మహోత్సవం

తొర్రూరు,ఏప్రిల్ 06,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆదివారం తొర్రూరు పాటిమీది ఆలయంలో శ్రీరామ నవమి వేడుకలు చాంబర్ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్ ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భక్తులందరూ భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్ని ఆ స్వామి వారి కృపకు పాత్రులై నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయు ఆరోగ్యాలతో ఉండాలని ఆ సీతారాముల వారిని కోరుకుంటున్నానని అన్నారు. ఇంత పెద్ద ఎత్తులో కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిన చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు అభినందనలు తెలిపారు. మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్, సోమ రాజశేఖర్, జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, పెదగాని సోమయ్య, కిషన్ యాదవ్, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# కమనీయం.. రాములోరి కళ్యాణం

నర్సింహులపేట,ప్రభాతవార్త:

మండల కేంద్రంతో పాటు రామన్నగూడెం, పడమటిగూడెం, కొమ్ములవంచ, పెద్దనాగారం గ్రామాల్లో ఆదివారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సింహులపేట గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహస్వామి దేవాలయంలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని జై హనుమాన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం అత్యంత రమణీయంగా జరిగింది. ముందుగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అలంకరించిన కళ్యాణ వేదికపై వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య అభిజిత్ లగ్నంలో శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. కళ్యాణానికి ముందుగా ఉత్సవ మూర్తులను ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు కొండబత్తిని జగదీశ్వర్ దంపతులు స్వామి వారికి పట్టు



వస్త్రాలు, అలువాల నవీన్ దంపతులు పుస్తే మెట్టెలు సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కళ్యాణ ఘట్టాన్ని తిలకిస్తూ రామనామ స్మరణతో ప్రాంగణం మార్మోగింది. జీలకర్ర బెల్లం ఘట్టాన్ని భక్తులు కనులారా వీక్షి ఒచారు. కళ్యాణ ఘట్టం సమయంలో మాంగాల్యాన్ని కళ్ళకు అద్దుకొని వారి భక్తిని చాటుకున్నారు. శ్రీ యోగానంద లక్ష్మీ నారసింహస్వామి దేవాలయ ప్రధాన అర్చకులు శ్రీ కుమారాచార్యులు, శ్రీ రాజరాజేశ్వర స్వామి ప్రధానార్చకులు దేవేంద్ర శర్మ ఆధ్వర్యంలో మాంగల్య ధారణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో రథోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జై హనుమాన్ కమిటీ సభ్యులు అలువాల నవీన్, అనుమండ్ల వెంకట్ రెడ్డి, బొల్లం రమేష్ బాబు, కొండబత్తిని జగదీశ్వర్, కల్లెడ మధు, బండి రమేష్, కొండబత్తిని రవికుమార్, ఈరగాని ముత్తయ్య, కొండెడ్డి క్రాంతి రెడ్డి, కడుదుల రామకృష్ణ, పొన్నం శ్రీకాంత్, చౌడవరపు శ్రీనివాస్, గౌని ఉపేందర్, గౌని భిక్షం, మంచినీళ్ల రఘు, గుండాల బిక్షం, కొండెడ్డి యాకుబ్ రెడ్డి, ఎరాగి వెంకన్న, ఎల్లావుల యాకన్న, భక్తులు తదితరులు ఉన్నారు.

# తొర్రూరు వార్త

## మసీదు నూతనకమిటీ ఎన్నిక

నెల్లికుదురు ఏప్రిల్ 6,ప్రబా తావార్త



మండల కేంద్రంలోని మసీదు నూతన సదర్ గ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుఎండి రెహమాన్ తెలిపారు. ఆదివారంమండల కేంద్రంలోని మసీదులో ముస్లింలందరూఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అనంతరం నూతన సదర్ గా ఎన్నికైన రెహమాన్ మాట్లాడుతూముస్లిం సోదరులఅభివృద్ధికి కృషిచేస్తానని అన్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎస్ కే జహుర్ పాషా, కోశాధికారిగా సిహెచ్చి ఎస్కే సుభాహని, నాయబ్ సదర్ ఎండి హనిఫ్, ప్రచార కార్యదర్శిగాఎండి అబ్రోజ్ పాషా, సెక్రటరీగాఎండిసాహెబ్ పాషా, సహాయకార్యదర్శిగా ఎండి అహ్మద్, గౌరవ సలహాదారులుగా సొందుఖాన్, సిరాజ్, అప్సర్ పాషా, బషీర్, అబ్దుల్లా, యాకూబ్ పాషా లను ఎన్నుకున్నట్లుతెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయి

నరసింహులపేట,ప్రభాతవార్త



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సూరబోయిన సతీష్ అన్నారు ఆదివారం మండల కేంద్రంలోని బిజెపి పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి తమ సిద్ధాంతం కుటుంబం కంటే దేశమే ముఖ్యం అని భావించే పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మైదం సురేష్ నెలకుర్తి సత్యనారాయణ మెరుగు యాకయ్య సందీప్ అంజి కుమార్ కాలు నాయక్ రమేష్ జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనవికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

నర్సింహులపేట,ప్రభాతవార్త

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జన వికాస ఆధ్వర్యంలో ఆదివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన వికాస మండల కో ఆర్డినేటర్ సుకన్య మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడానికి నీళ్ల దానం ఎంతో గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో చౌడారపు శ్రీనివాస్ నాగలక్ష్మి దంపతులు సంతోష్, సౌజన్య, బొల్లం మంగమ్మ, గద్దం మంగమ్మ, గౌని లక్ష్మి దంపతులు చెన్నూరి మంజుల, సౌజన్య, విక్రం, వందన రవి, జన వికాస సభ్యులు గుగ్గిళ్ళ స్వర్ణలత, గుగ్గిళ్ళ స్వరూప, రాణి తదితరులు






## కమనీయం...సీతారాముల కళ్యాణం

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో ఆదివారం సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. గత నెల 30న విశ్వావసునామ ఉగాది రోజు శ్రీరామ నవరాత్రి ఉత్సవాలు ఆలయ ప్రాంగణంలో ప్రారంభం కాగా వారం రోజులుగా నిత్య పూజలు నిర్వహించారు. ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో స్వామి సన్నిధిలో గోటి తలంబ్రాల దీక్ష కొనసాగగా రామాయణ ప్రవచన కార్యక్రమం కూడా జరిగింది. కాగా శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం స్వామివారి కళ్యాణోత్సవ వేడుక నిర్వహించగా ఆరోజు ఉదయం నుండే కళ్యాణ సందడి ప్రారంభించారు. ఈ తంతులో భాగంగా భక్తులు స్థానిక గ్రామపంచాయతి కార్యాలయ ప్రాంగణంలో ఎదుర్కొళ్లు నిర్వహించి తలంబ్రాల బియ్యం, పట్టు వస్త్రాలు ఆలయానికి తరలించారు. ఆలయ ప్రాంగణంలోని ప్రత్యేక వేదికను అందంగా అలంకరించి శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని సాంప్రదాయరీతిలో అర్చకులు వేదాంతం నర్సింహాచార్యులు, వేణుగోపాలాచార్యులు వేద మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. పెద్దెత్తున తరలివచ్చిన భక్తుల జయజయధ్వానాల మధ్య కళ్యాణ వేడుక కొనసాగింది. కళ్యాణోత్సవం అనంతరం కొంతమంది భక్తుల సహకారంతో ఆలయ ప్రాంగణంలో అన్న ప్రసాద వితరణ, బెల్లం పానకం పంపిణి చేపట్టారు. కళ్యాణం నిర్వహించిన వేదికపై స్థానిక ప్రముఖులు పలువురు ఆసీనులు కాగా లక్ష్మీనారాయణస్వామి సేవా సమితి సభ్యులు విశేషంగా కృషి చేసి కళ్యాణోత్సవ వేడుకలను విజయవంతం చేసారు. అదేరోజు రాత్రి పట్టణంలో స్వామి వారి ఊరేగింపు నిర్వహించగా ఇంటింటికి భక్తులు మంగళహారతులు పట్టారు.



## గ్రామగ్రామాన రామనామ ఘోష

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండలంలోని ఊరు వాడ మొత్తం రామనామ స్మరణతో మారుమోగిపోయింది. మండలంలోని ప్రతి గ్రామంలో, పలు ఆవాస ప్రాంతాల్లో శ్రీరామనవమి ఉత్సవాల సంబురాలు అంబరాన్నంటాయి. ఆయా ప్రాంతాల్లో అందుబాటులో ఉన్న ఆలయాల ప్రాంగణాల్లో సీతారామ కళ్యాణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అన్న ప్రసాద వితరణలు చేపట్టారు. వారం రోజుల ముందు నుండే ఆయా గ్రామాల పెద్దలు, యువకులు ఉత్సాహంగా రామనవమి ఉత్సవాల నిర్వహణ కొరకు కార్యాచరణ చేపట్టి పనులను ముందుకు నడిపించారు. ఆరోజు అన్ని గ్రామాల్లో ప్రతి ఇల్లు ఖాళీ కాగా ఆలయ ప్రాంగణాలు కిటకిటలాడిపోయాయి. ఎవరినోట విన్నా జైశ్రీరాం నినాదాలు ప్రతిధ్వనించాయి. మండలంలోని నాయకపల్లి, అప్పరాజుపల్లి గ్రామాలో రామాలయాలు ఉండగా అక్కడి భక్తుల ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణాల్లో సీతారామ కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బొద్దుగొండ, కొల్లాపురం, మట్టెవాడ, మచ్చర్ల, దామరవంచ, తీగలవేణి, రాజనపల్లి, గుండెంగ, మదనాపురం, గాజులగట్టు, అయోధ్యాపురం, పొనుగోడు, భూపతిపేట, వెంగంపేట, సీతానాగారం, కొమ్ములవంచ, బ్రాహ్మణపల్లి గ్రామాలతో పాటు ఇంకా అనేక ఆవాస ప్రాంతాల్లో దేవతామూర్తుల ఉరేగింపు, కళ్యాణోత్సవ వేడుకలను భక్తుల జైశ్రీరాం నినాదాల మధ్య ఉత్సాహంగా నిర్వహించారు.



## గూడూరులో బిజెపి అవిర్భావ దినోత్సవం

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం గూడూరులో ఆ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈమేరకు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు బిజెపి జెండాను ఎగురవేసారు. అదేవిధంగా మండలంలోని పలు గ్రామాలతో పాటు బూత్ కమిటీల ఆధ్వర్యంలో కూడా పార్టీ జెండాలు ఎగురువేసి ఆవిర్భావదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి జిల్లా, మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.



## సిఐటియు ఆధ్వర్యంలో రణదీవే వర్ధంతి

*కేసముద్రం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంలో ఆదివారం సిఐటియు ఆధ్వర్యంలో బిటి రణదీవే 35వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌజ్‌లో సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్కా మురళి ఆధ్వర్యంలో రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్ మాట్లాడుతూ అనేక కార్మిక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న రణదీవే తన జీవితమంతా కార్మికుల సంక్షేమం కొరకు ధారపోసాడన్నారు. ఆయన ఆశయాల సాధనకొరకు కార్మికవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి కిషన్, గుంజపడుగు శ్రీను, సుంచు శ్రావణ్, లింగాడపు ఆకయ, ఎలబోయిన సారయ్య, బండారు వెంకన్న, మంచాల శంకర్, అదిగే విజేందర్, నూకల వెంకటేశ్వర్లు, బ్రహ్మచారి, కుమార్, ఏకరాజ్యం, వీరన్న, ఎసల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో సీతారామ కళ్యాణోత్సవం

*కేసముద్రం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లి శివరామగిరి క్షేత్రంలో ఆదివారం సీతారమా కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా ఇక్కడి ఆలయంలో ఆదివారం ఉదయం కళ్యాణోత్సవ వేడుకలు చేపట్టగా తొలుత దేవతామూర్తులతో గ్రామంలో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని కళ్యాణ మండపంలో సీతారామ కళ్యాణోత్సవాన్ని వేదమంత్ర హోష మధ్య అర్చకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల కుమారస్వామి, సునిత, బండారు బుచ్చిరాములు, అనురాధ దంపతులు పాల్గొని కళ్యాణం జరిపించారు. ఈ వేడుకల్లో గ్రామ మాజీ ఉపసర్పంచ్ బోడ ముని, లక్ష్మణ్, వెంకన్న, బాలు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లిలో అన్నప్రసాద వితరణ

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్, మానస దంపతుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. శ్రీరామనవమి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సీతారామ కళ్యాణోత్సవ వేడుకలో పాల్గొన్న భక్తులందరికీ ఈ అన్నప్రాసద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూనెం యాకయ్య, పుల్లూరు మల్లయ్య, ముత్యం శ్రీనివాస్‌లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.



## డిటిఎఫ్ జిల్లా ప్రతినిధుల ఎన్నిక

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

డిటిఎఫ్ జిల్లా శాఖ ప్రతినిధులుగా మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన జిల్లా కమిటీ ఎన్నిక కాగా ఈ కమిటీలో మండలం నుండి ఇద్దరికి అవకాశం కల్పించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. జిల్లా కార్యదర్శిగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు గుంటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని అయోధ్యాపురం పిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఈశాల లక్ష్మయ్యలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, పెండింగ్ బిల్లుల చెల్లింపులకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు.

## నేడు గూడూరులో జైభీం జై సంవిధాన్

*గూడూరు, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 7న గూడూరులో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి జనార్థన్‌రెడ్డిలు హాజరవుతున్నారని, తొలుత బస్టాండ్ సెంటర్‌లో ప్రతిజ్ఞ అనంతరం స్థానిక కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం గూడూరులో ఎస్టీ సబ్‌ప్లాన్ కింద చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేస్తారని, పార్టీ శ్రేణులందరు హాజరు కావాలని వెంకటేశ్వర్లు కోరారు.

## కనుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

*గంగారం ఏప్రిల్ 06ప్రభాతవా*

మండలంలోని కోమాట్లాగూడెం శ్రీ కోదండరామలయం తో పాటు మండల కేంద్రంలో పలు గ్రామలల్లో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు,కోదండరామలయం లో పండిత్ శివ తివారి, వేద మంత్రోత్సరణ నడుమ రామాలయం లో అభిషేకాలు చేసి ధూప దీప నైవేద్యాలతో స్వామివారికి పూజ కార్యక్రమం నిర్వహించినా ,అనంతరంకాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు దంపతులు రాములోరి కి పట్టువస్త్రాలు సమర్పించాగా ,హైందవ సంప్రదాయ ప్రకారం వరుడు రామయ్య, వధువు సీతమ్మ కు సీతారములకల్యాణం అంగరంగ వైభవంగా జరిపించారు ,ఈ కార్యక్రమంలో గంగారం ఎస్ ఐ రవికుమార్,నర్సంపేట,వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి,రెడ్డినాయక్ పాల్గొని స్వామివారికి తలంబ్రాలు సమర్పించారు అనంతరం కోదండరామలయం చైర్మెన్ సైప సురేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమాన్నీ గంగారం ఏస్ ఐ రవికుమార్ ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో శివసత్తులు,శ్రీరామ భక్తులు,మడగూడెం లో మహబూబాబాద్ విద్యుత్ ఎస్ ఈ నరేష్,ప్రొపెసర్,నారాయణ, తుడుండెబ్బ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం,ప్రతాపాన్ని శ్రీకాంత్ ,ప్రభాకర్,లక్ష్మయ్య,రవి,సురేష్ కోదండరామలయం కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# జిల్లా వ్యాప్తంగా అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు

**- ఘనంగా శ్రీ సీతారాముల కళ్యాణం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని పట్టణాలతోపాటు మండలాలు, గ్రామ గ్రామాన శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా గ్రామగ్రామాల్లోని రామాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలను అంగరంగ వైభవంగా ఆయా కమిటీల సభ్యుల ఆధ్వర్యంలో దేవాలయాల పురోహితులు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా జనగామ పట్టణంలోని పాతబీటు బజారులో 72వ శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని సంపత్కుమారాచార్య కృష్ణమాచార్య సిద్ధాంతి, పురోహితులు అప్పయ్యశాస్త్రీతోపాటు వివిధ పండితులు ఉత్సవకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో పజ్జూరి గోపయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్త, పోకల లింగయ్య, పజ్జూరి జయహరి, ఐత శ్రీకాంత్, పోకల వేణు, నందుబజాజ్, సోమ హనుమంతరావు, బచ్చు అశోక్, బుస్స పాండు, కందుకూరు శ్రీనివాస్ గోవిందులోయ, అరుగుల శ్రీనివాస్, ద్వారకదాసు బజాజ్, అయిత శ్రీనివాస్, రమేష్, శంకర్ తదితరులు హాజరయ్యారు. శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి కళ్యాణం కన్నులార తిలకించి స్వామివారి తీర్థప్రసాదాలను అందుకున్నారు. అదేవిధంగా పట్టణంలోని స్థానిక కళ్లెంరోడ్డులోని భక్తమార్కండేయ స్వామి ఆలయంలో పూజారి మేడారం రవి ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

**- లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం..:**

జిల్లాకేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీ మూలబావి శ్రీ హనుమత్ రామనాథ సహిత శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీ రామనవమి వేడుకలు ఆదివారం అంగరంగ మహా వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయం భక్తజన రామనామ



స్మరణతో మారుమ్రోగింది. మూలమూర్తులకు ప్రాతఃకాల సేవాకాలం, ఆరాధనలతో మొదలైన వేడుకలు ధ్వజారోహణ, ఎదుర్కోల్లు ఉత్సవం, మండప ప్రవేశం, గణపతి పూజతో సీతారాముల కళ్యాణోత్సవం ప్రారంభమైనది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భక్తుల రామనామ సంకీర్తనల నడుమ సుముహూర్తం జరిగింది. అనంతరం పుష్పమాలాంకరణ, కన్యాదానం, సీతారాముల గోత్ర ప్రవరలు, అక్షితారోపన, అష్టోత్తర శతనామార్చన, మహా భోగము, మహా నీరాజనము, మహా మంత్ర పుష్పము, అద్భుతమైన రీతిలో వైదిక పూజా క్రతువులను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భాగంగా మోహనకృష్ణ మాట్లాడుతూ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు, లోకాభిరాముడు అయిన శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఈ దేవాలయంలో భగవత్ సంకల్పం, గత పదిహేను సంవత్సరాలుగా అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాముడి కృపాకటాక్ష వీక్షణాదులతో భక్తులు భోగభాగ్యాలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారని, లోక సంరక్షణ, లోక కళ్యాణమే సీతారాముల కళ్యాణం అని, సకల ధర్మాలకు రాముడే నిదర్శనమని, మానవాళికి ఆదర్శమూర్తియను రాముడి గుణగణాలను కీర్తించారు. దేవాలయ గౌరవ అధ్యక్షులు గజ్జెల నర్సిరెడ్డి మాట్లాడుతూ కన్నుల పండువగా జరిగిన శ్రీ రామ నవమి వేడుకలను నిర్వహించిన అర్చకులకు, సహకరించిన భక్తులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అర్చకులు మహాదాశీర్వచనం అందించగా దేవాలయ కమిటీ అన్నప్రసాద వితరణ జరిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో ప్రముఖ ధార్మిక వరేణ్యులు ఛావళి



చంద్రశేఖర్ శర్మ దంపతులు, కందాడి యాదగిరి రెడ్డి, మల్లారెడ్డి, యెలసాని కృష్ణమూర్తి, రాంబాబు, జక్కా నర్సిరెడ్డి, ఉపేందర్ రెడ్డి, పాశం శ్రీశైలం, రాంప్రసాద్, కళ్లెం నాగరాజు, ఉమాకర్ రెడ్డి, ఉపేందర్, దామోదర్, వేణుగోపాల్, మధుసూధన్, సంజీవ పలువురు కమిటీ సభ్యులు తదితరులతో పాటుగా మహిళా భక్త బృందం భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ రామాలయంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం నిర్వహించగా కళ్యాణానికి వందలాదిగా భక్తులు తరలివచ్చి కళ్యాణోత్సవాన్ని కన్నులార తిలకించారు.

**- శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యేలు ..:**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని ఘనపూర్ మండలంతోపాటు స్టేషన్ ఘనపూర్ మండలంలోని తాటికొండ మరియు చిల్పూర్ మండలం నష్కల్ గ్రామాలలోని రామచంద్ర స్వామి ఆలయాల్లో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకలలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములకు పట్టు వస్త్రాలు సమర్పించి వేద మంత్రోచ్చరణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ వేడుకను తిలకించారు. అనంతరం సీతా సమేతుడైన శ్రీ రామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పాలకుర్తి మండలం వల్మిడి శివారులో రాములు గుట్టపై రామాలయంలో సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డిపట్టు వస్త్రాలు సమర్పించారు. మాజీ మంత్రి దయాకర్ రావు స్వామి వార్లలను దర్శించుకున్నారు.

## రాములవారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

*పర్వతగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

పర్వతగిరి మండల పరిధిలోని ఏనుగల్లు గ్రామ శివారు మల్యాతండా గ్రామంలోని శ్రీఅభయాంజనేస్వామి దేవాలయం నందు అంగరంగ వైభవంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్‌నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యేని అధ్యక్షులు భూక్య శ్రీనివాస్‌నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు, ఎమ్మెల్యే నాగరాజుని పూర్ణకుంభంలో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, టిపిసిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## యాబై వేలు కొట్టు... ఇంటి నెంబర్ పట్టు...!

**-నేనే రాజు, నేనే మంత్రి**

**అధికారులతో ఏ సంబంధం లేదు**

**-ఏ ఉన్నతాధికారితో కుమ్మక్కు..?**

**-లబోదిబోమంటున్న బాధితులు**

*నల్లబెల్లి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త*

నేనే రాజు, నేనే మంత్రి ఏ అధికారిని కలువాల్సిన అవసరం లేదు. నాకు 50వేల రూపాయలు కొట్టండి ఇంటి నెంబర్ పట్టండి అని ఓ నాయకుడు సుమారు 12మంది వ్యక్తుల వద్ద ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చొప్పున వసూలు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటన మండలంలోని శనిగరం గ్రామ శివారులో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, విశ్వసనీయుల కథనం ప్రకారం శనిగరం గ్రామశివారు జాతీయ రహదారి సమీపంలో గల పెట్రోల్ పంప్ పరిసర ప్రాంతాలలో గత కొన్ని సంవత్సరాలుగా కొంత మంది ఇండ్లు నిర్మించుకొని నివాసం కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో జాతీయ రహదారికి ఆనుకొని ఈ స్థలాలు ఉండటంతో స్థలాలకు సంబంధించిన యజమానులు తాముసైతం ఇండ్లు నిర్మించుకుంటామని ఇంటి నెంబర్‌తో పాటు జాగకు సంబంధించిన ఇబ్బందులు ఏమి లేకుండా ఉండటం కోసం సదరు నాయకున్ని కలువడంతో ఏ అధికారిని కలువడం అవసరం లేదు. నేనే రాజు, నేనే



మంత్రి అన్నట్టుగా ఒక్కొక్క ఇంటి నెంబర్‌కు యాబై వేల రూపాయలు ఇస్తేనే మీకు అనుమతులు ఇప్పిస్తానని నమ్మబలికి ఒక్కొక్కరి వద్ద యాబై వేల రూపాయలు వసూలు చేసినట్లు బాధితులు చెప్పకనే చెబుతున్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సంబంధం లేకుండా ఈ తంతు కొనసాగడం గమనార్హం. ఈ విషయం మండలంలో దావణంలా వ్యాపించినట్లు మండల ప్రజలు గుసగుసలాడుతున్నారు. మరోపక్క గతంలో మండలంలో పనిచేసిన సంబంధిత ఉన్నతాధికారితో కుమ్మక్కయి ఈ నాయకుడు ఈ తంతు నడిపినట్లు పలువురు పేర్కొంటున్నారు. ఇలా యాబై వేల రూపాయలు ఒక్కొక్కరి వద్ద వసూలు చేసినప్పటికి ఇప్పటి వరకు ఇంటి నెంబర్ ఇప్పించకపోగా ఆ బాధితులను చెప్పులు అరిగేలా ఆ నాయకుడు తిప్పించుకుంటున్నాడని పలువురు బాధితులు పేర్కొన్నారు. కంచె చేనుమేసే విధంగా అధికారే ఓ నాయకునితో కుమ్మక్కై ఇలాంటి డబ్బుల వసూళ్ల పర్వానికి పాల్పడితే మేము ఎవరికి చెప్పుకోవాలని బాధితులు వాపోయారు. ఇదిలా ఉండగా ఇటీవల స్థానిక పంచాయతీ అధికారి పి.రవి దృష్టికి బాధితులతో పాటు కొంత మంది స్థానిక నాయకులు ఈ సమస్యను తీసుకెళ్లడంతో ఈ సంఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు విచారణ చేపడతామని స్థానిక పంచాయతీ అధికారి పి.రవి పేర్కొన్నారు. ఇప్పటికైనా నేరుగా సంబంధిత శాఖ



అధికారులకు ఇంటినెంబర్‌కు సంబంధించిన దరఖాస్తులను ఇవ్వాలి తప్పా ఇలా మేము ఇప్పిస్తామని పైరవి కారుల అవతారమెత్తిన నాయకులను ఎవరు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దని కొంత మంది నాయకులు, అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి వసూళ్లకు పాల్పడిన నాయకుడిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బాధితులు పేర్కొన్నారు. దీనిపై తక్షణమే తమకు న్యాయం జరిగేలా చూడటంతో పాటు ఇంటి నెంబర్ ఇప్పించి తమ వద్ద తీసుకున్న వేల రూపాయలను వెంటనే ఆ నాయకుడి నుండి ఇప్పించాలని అధికారులతో పాటు ప్రభుత్వానికి బాధితులు మొర పెట్టుకుంటున్నారు.

## కార్మిక సంక్షేమమే ధ్యేయంగా కృషిచేసిన ఆదర్శనీయుడు రణదివే

గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త:



జాతీయస్థాయిలో కార్మికవర్గ స్థాపనకు ఆద్యుడు, సిఐటియు ప్రధాన నాయకులు, కార్మిక పక్షపాతి, కార్మిక సంక్షేమమే ధ్యేయంగా కృషి చేసిన ఆదర్శనీయులు బి.టి రణదివే అని సిఐటియు రాష్ట్రకార్యదర్శి వంగూరి రాములు అన్నారు. సిఐటియు జాతీయనాయకులు బి.టి. రణదివే వర్ధంతి సందర్భంగా స్థానిక సివిల్ సప్లై గోదాం వద్ద సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని రణదివే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ముంబైలోని వస్త్రపరిశ్రమ కార్మికుల గిరినకామ్‌గార్ సమాఖ్యలోను, రైల్వేకార్మికుల పోరాటంలో రణదివే క్రియాశీలకంగా కృషిచేశారన్నారు. తెలంగాణలో భూస్వాముల దోపిడి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన చారిత్రాత్మక పోరాటం తెలంగాణ సాయుధ పోరాట కాలంలో సిపిఎం జాతీయ ప్రధానకార్యదర్శిగా ఉంటు రణదివే సాయుధ పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కందునూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన వర్ధంతి కార్యక్రమంలో మండల అధ్యక్షులు అంబటి వీరస్వామి, సిపిఎం, సిఐటియు నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, షేక్ మౌలానా, కుంటా రామకృష్ణ, ఇస్తారి, సర్వయ్య, కోటయ్య, రాంబాబు, రమేష్, ముత్తయ్య, సాయి, లక్ష్మీ, ఏసు, అంజి, కార్మికులు, తదితరులున్నారు.

## జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### -విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించే కార్యక్రమం

మహాదేవపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల, మహాదేవపూర్ హెచ్ ఎం శ్రీ బి రాజిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి మరియు విద్యార్థులు శ్రీ మందరగిరి వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేసి చల్లని నీళ్లతో భక్తులకు దాహం తీరుస్తు వారి సేవాగుణాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ కె.పవన్ కుమార్, పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ..ప్రస్తుత సమాజంలో సేవ మృగ్యమైపోతున్న ఈ తరుణంలో బాలుర పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల్లో సేవా దృక్పథం పెంపొందించే కార్యక్రమం నిర్వహించడం ఓ శుభపరిణామం.విద్యార్థుల్లో సేవాదృక్పథం చిన్నతనంలోనే బలంగా నాటితే వారు ఎదిగిన తరువాత సమాజం పట్ల సానుకూలంగా స్పందించి తనవల్ల సాధ్యమయ్యే సహాయం, సేవ చేసే సహృదయత వృద్ధి చెందుతుందని పిఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి అన్నారు. ఇలాంటి పనులు అలవాటు చేయగలిగితే పిల్లల్లో సేవాదృక్పథంతో పాటు ఒక కార్యక్రమాన్ని ఎలా నిర్వహించడమో అనేది కూడా నేర్చుకుంటారని మహాదేవపూర్ సబ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ అన్నారు. ఈ చలివేంద్రానికి మహాదేవపూర్ పిఏసీఎస్ చైర్మన్ శ్రీ చల్ల తిరుపతి రెడ్డి వారి ప్లాంట్ నుండి చల్లని తాగునీరు అందించారు. శ్రీ సాయిరాం టెంట్ హౌస్ అంబటిపల్లి ఉచితంగా టెంట్ వేసారు. దాదాపు 800 లీటర్ల చల్లని తాగునీరు ఈ చలివేంద్రం ద్వారా విద్యార్థులు భక్తుల దాహం తీర్చడంలో సఫలమయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, మధు, అన్కరి ప్రభాకర్, దేవేందర్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ

మహాదేవపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

ఈరోజు శ్రీరామ నవమి సందర్భంగా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు దంపతుల పేరు మీద, మరియు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, యువ నేత దుద్దిళ్ళ శ్రీను బాబు దంపతుల పేరు మీద ప్రత్యేక పూజలు, అర్చనలు జరిపించిన బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి భాస్కర వెంకటరమణ వెల్లడించారు.

# ఘనంగా భారతీయజనతా పార్టి ఆవిర్భావ దినోత్సవం

గార్ల, ఏప్రిల్6 ప్రభాతవార్త:

భారతీయ జనతాపార్టి మండల కమిటి ఆధ్వర్యంలో మండలంలో భారతీయ జనతా పార్టి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టి మండల అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ వేడుకలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మైనార్టి మోర్చా రాష్ట్రకార్యదర్శి రావూక విమల్‌కుమార్‌జైన్,లు పాల్గొని పార్టిజెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి, పార్టి జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆవిర్భా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కోకన్వీనర్ తోడేటి



నాగరాజు, మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు జస్వంత్ఠాగూర్, మండల నాయకులు వెంగళి బుచ్చిబాబు, గోన సాయికృష్ణ, రేకం నవీన్, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, పార్టి అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

సీతంపేట గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు గుండెబోయిన నాగమణి ఆధ్వర్యంలో మండల పరిధి సీతంపేట గ్రామంలో బిజెపిపార్టి 45వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామంలో పార్టి జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంచిపెట్టి వేడుకలను ఘనంగా నిర్వహించి సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో గ్రామబూత్ అధ్యక్షులు పూనెం రాంబాబు, మండల గిరిజన మోర్చా అధ్యక్షులు వాంకుడోత్ వీర్యానాయక్, ఈసం ప్రదీప్, పూర్ణ, రాజు, రవి, పాపయ్య, నాగేంద్రబాబు, నవీన్, తదితరులున్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మహాదేవపూర్, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ పురస్కరించుకొని మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ గారి అధ్యక్షతన బీజేపీ గద్దె వద్ద భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించినా అనంతరం మహాదేవపూర్ ప్రతీ బూతులలో కూడా బీజేపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది,అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 06 తేదీన ఆవిర్భవించి నేటితో 45 సంవత్సరాలు పూర్తి చేసుకుందని, 2 ఎంపీ సిట్ల తో మొదలయినా బీజేపీ నేడు దేశం లో వరుసగా 3 వ సారి అధికారం లో ఉందని,అలాగే ప్రపంచ దేశాలు అన్ని ఈ రోజు భారతదేశం వైపు చూస్తున్నాయని దానికి కారణం మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు అని అన్నారు, రామ మందిర నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు, త్రిబుల్ తలాక్, అలాగే మొన్న పార్లమెంట్ లో వాక్ఫ బోర్డు లో సవరణ లు కావచ్చు ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ సాధించిన చరిత్ మాత్మక విజయాలు ఎన్నో ఉన్నాయని,రానున్న రోజులలో బీజేపీ తెలంగాణాలో కూడా అధికారంలోకి వస్తుందని, ప్రజలను బిఆర్ఎస్, కాంగ్రెస్ మాయ మాటలతో నమ్మించి మోసం చేశాయని, 10 సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణను అప్పుల కుప్పగా చేసిందని,ఇప్పుడు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 6 గ్యారెంటీల పేరుతో గెద్దె నెక్కి, వాటిని అమలు చేయడంలో అడ్రస్ లేకుండా పోయిందని,ఈ రెండు పార్టీలు ఉచిత పథకాల పేరుతో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారుస్తున్నాయని,తెలంగాణాలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అధిక మొత్తంలో సిట్లను కైవసం చేసుకొని సత్తా చాటుతుందని, అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడడం జరిగింది, ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ నెంబర్ ఆకుల శ్రీధర్,బీజేపీ నాయకులు, కన్నెబోయిన ఐలయ్య, ఆదువ లక్ష్మీ మ్మనారాయణ,సాగర్ల రవీందర్,పూర్ణచేందర్,నాగుల సాయి,రాకేష్, రాజు, రాంకీ,సాయి, సంపత్, సంతోష్,హస్సి,చింటూ,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామచంద్రస్వామి అవతారంలో బుగులు వెంకటేశ్వరస్వామి

చిల్పూర్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :



చిల్పూర్ మండలకేంద్రంలో ఉన్న అత్యంత ప్రసిద్ది గాంచిన శ్రీ బుగులు వెంకటేశ్వరస్వామి సన్నిధిలో ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా ఆలయంలో సీతారాములకళ్యాణోత్సవం ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా వివిధ గ్రామాలనుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు గణగోని రమేష్, తాళ్ళపల్లి బిక్షపతి, వేముల వెంకటేశ్వర్లు, గోలీ రాజశేఖర్ కే.రాజయ్య, భూక్యాశ్రీను, ఏ.అశోక్, జూనియర్ అసిస్టెంట్ కే.మోహన్ ,అర్చకులు బి .రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. దాతలు స్వామిరి రామావతార ఆభరణాలు ఇచ్చిన దాత పూతకనూరి సతీష్ కుమార్ పుష్పలత, వరిగిన శ్రీధర్ గరికపాటి అనిరుద్ పుష్పాలంకరణ దాతలు హైదరాబాద్ వాస్తవ్యులు. అన్న ప్రసాద దాతలు తిరుమణి కిషన్ పటేల్ స్రవంతి కరీంనగర్ వాస్తవ్యులు, వడపప్పు బెల్లంపానకం దాతలు గుళ్ళపెల్లి శ్రీనివాస్ భవాని రాయపోలు చంద్రశేఖర్ చంద్రకళ కంచనపల్లి వాస్తవ్యులు, జల ప్రసాదం దాత గొల్లపల్లి సారయ్య, స్వర్ణలత చిలుపూరు గుట్ట వాస్తవ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

తరిగొప్పుల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం జండా ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బిజెపి ఇప్పుడు ప్రపంచంలో అతిపెద్ద పార్టీ అని, అదేవిధంగా అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీగా అవతరించిందని, దీనికి ఎంతోమంది త్యాగధనులు వేసిన పునాదులను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త నిస్వార్థంతో అంకితభావంతో ఏమి ఆశించకుండా పనిచేయడం వల్ల ఈరోజు భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య



పార్టీగా అవతరించిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ఎప్పుడు అధికారం కోసం వెంపర్లాడకుండా ప్రజల అభ్యున్నతి కోసం దేశ ప్రజల ఆకాంక్ష మేరకు కొన్ని సవరణలు సాహసోపేత సంస్కరణలు తీసుకోవడంలో వెనకడుగు వేయదని అన్నారు. అంత్యోదయ విధానమే భారతీయ జనతా పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగానే ఈరోజు పేదవారు ఆకలితో పస్తులు ఉండకూడదనే ఉద్దేశంతో నరేంద్ర మోదీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎడెల్లి రామ్ నర్సింహారెడ్డి, పబ్బోజు రామ్ బ్రహ్మచారి ,తలకొక్కుల శ్రీనివాస్ ,కొన్నే రాజు, జంగ వీర కుమార్, చిలువేరు వెంకటేష్ అంకం నాగభూషణం ,రాజారాం తదితరులు పాల్గొన్నారు.

## హసన్ పర్తిలో భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

హసన్ పర్తి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త.

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు హసన్ పర్తి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించుకున్నారు. భాజపా మండల అధ్యక్షులు మారం తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ పాల్గొని హసన్ పర్తి మెయిన్ సెంటర్ లో పార్టీ జెండా ఆవిష్కరించినాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ ఇప్పుడు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించింది. పార్టీకి కార్యకర్తలే పునాదులు జనసంఘ్ నుంచి జనతా పార్టీగా,ఆ తర్వాత భారతీయ జనతా పార్టీగా, అవతరించింది. ఇంత గొప్ప విజయం సాధించామంటే ఎందరో నాయకులు, కార్యకర్తల కృషి ఫలితమే అని గుర్తు చేశాడు. ఈ సందర్భంగా భాజపా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మారుపెల్లి రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే కోడ్ మెంబర్స్ మేకల హరిశంకర్, దాసరి రాజు, ఓబిసి మోర్చా జిల్లా అధికార ప్రతినిధి పెద్దమ్మ నాగరాజు,డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, సీనియర్ నాయకులు గంట సత్యం, చేకిలం రాజేశ్వరరావు, దాది మధుసూదన్, పెద్దమ్మ శ్రీనివాస్, శీలం బిక్షపతి, దాది మధుసూదన్, వేల్పుల మహేందర్, , ఇమ్మడి కరుణాకర్, మారం కుమారస్వామి రవితేజ, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అన్నారంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పర్వతగిరి, ఏప్రిల్ 6, ప్రభాతవార్త

మండలంలోని అన్నారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు బుర్ర సంతోష్ కుమార్ పార్టీ జెండా ఎగురవేశారు. ఈ



సందర్భంగా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కుసుమ యాకాంబ్రం మాట్లాడుతూ జనసంఘ్ నుంచి 1980 ఏప్రిల్ 6న శ్యాంప్రసాద్ ముఖర్జీ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అటల్ బిహారి వాజ్‌పేయి, ఎల్కె అధ్వాని ఆధ్వర్యంలో బిజెపిగా అవతరించిందన్నారు. అప్పుడు ఇద్దరు ఎంపీలతో మొదలైన బిజెపి వరుసగా మూడవసారి అధికారంలోకి రావడం జరిగిందని, ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్, సీనియర్ నాయకులు బత్తిని జలందర్, మండల యువ మోర్చా అధ్యక్షులు గొల్లపల్లి సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

ఐనవోలు,ప్రభాతవార్త

ఐలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం ఉప ఆలయమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం లో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతా రాముల కళ్యాణం అత్యంత వైభ వంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి దేవాలయ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు మల్లికార్జునస్వామి ఆలయం నుం డి పట్టు వస్త్రాలు సమర్పించారు.కళ్యాణ మహోత్సవం అనంతరం టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు,మాజీ ఎంపీపీ మధుమతి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాముల వారి కళ్యాణ మహో త్సవానికి భక్తిశ్రద్ధలతో అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆశీర్వా దం తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉప ప్రధాన అర్చకులు పాత ర్లపాటి రవీందర్,ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ,అర్చకులు నందనం భానుప్రసాద్ శర్మ, పాత ర్లపాటి నరేష్ శర్మ, విక్రాంత్ వినా యక్ జోషి,ఆలయ మాజీ చైర్మన్ మునిగాల సంపత్ కుమార్ దంప తులు, మాజీ ఉప సర్పంచ్ అద్ద గుడి సతీష్,భక్తులు పాల్గొన్నారు



## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే....

తిమ్మాపూర్, ప్రభాత వార్త

కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిదవ డివిజన్ అలుగునూర్, పొలంపల్లి గ్రామాల్లో శ్రీరామ నవమి సందర్భంగా జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం లో మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ రాముని చరిత మనకు నిత్యం ఆదర్శం కావాలన్నారు. భక్తి శ్రద్ధలతో జరిగే ఇలాంటి ఉత్సవాలు ప్రజల ఐక్యత ను, సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అయన పేర్కొన్నారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీస్సులు అందజేశారు



## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

మానకొండూర్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని లక్ష్మీ ్మపూర్ గ్రామంలో ఆదివారం బిజెపి 45 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు భాస్కరాచారి, మండల



అధ్యక్షుడు కంది రాజిరెడ్డి పాల్గొని బిజెపి జెండా ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ జనతా పార్టీ అన్నారు. అటల్ జి ,అద్వానీజీ ఆశయాలతో నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని కొనియాడారు. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ సారథ్యంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా మండల కార్యదర్శి బండారి హరీష్, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు రాపాక జగన్, పోలింగ్ బూత్ అధ్యక్షులు ఉప్పు సాయినితీష్ పటేల్, రాపాక లక్ష ్మణ్, వెల్ది పోలింగ్ బూత్ అధ్యక్షులు నగునూరి ప్రవీణ్, నాయకులు పెంట రమేష్, ఎడ్ల రవీందర్, ఉప్పు రవీందర్, గుండేటి లక్ష్మీ ్మనారాయణ,వీర్ల మహేష్,పిట్టల సురేష్ చుక్క మహేష్, రాపాక ప్రశాంత్, సుంక ఉదయ్ కుమార్, ఎల్లయ్య,సారయ్య, అశోక్, విటల్, కుమార్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి సందర్భంగా పట్టు వస్త్రాల సమర్పించిన "అల్ఫోర్స్" నరేందర్ రెడ్డి దంపతులు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

నగరంలోని స్థానిక వావిలాల పల్లిలోని గుండు హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలకు ప్రముఖ విద్యావేత్త, విద్యారంగా మార్గదర్శకులు "అల్ఫోర్స్" డా.వి. నరేందర్ రెడ్డి సతిసమేతంగా ఆలయ కమిటీ సభ్యులకు స్వామివారి కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కాసర్ల మధుకర్ రెడ్డి ఉపాధ్యక్షుడు తుమ్మల రవీందర్ రెడ్డి ,సంపత్ రెడ్డి కిషన్ రావు శివకుమార్ సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, ఎం రవీందర్ రెడ్డి, బి మహేందర్ రెడ్డి, సంజీవరావు, మునీందర్, రాంచందర్ రెడ్డి, మాధవరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ భూమా గౌడ్ వీర దేవేందర్ పటేల్ , డాక్టర్ కిరణ్ , డాక్టర్ రాజిరెడ్డి, టి రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు..



## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

మానకొండూర్, ప్రభాతవార్త :

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని మానకొండూర్, వెల్ది, లింగాపూర్, లక్ష్మీ ్మపూర్, వేగురుపల్లి, పచ్చునూర్, అన్నారం, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, గంగిపల్లి, కొండ పలకల పలు గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు పలు గ్రామాలలోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మానకొండూరులో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.



## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్..

మానకొండూర్, ప్రభాతవార్త :

శ్రీరామనవమి సందర్భంగా ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల దేవాలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. మండలంలోని మానకొండూర్, వెల్ది, లింగాపూర్, లక్ష్మీ ్మపూర్, వేగురుపల్లి, పచ్చునూర్, అన్నారం, గట్టుదుద్దనపల్లి, చెంజర్ల, గంగిపల్లి, కొండ పలకల పలు గ్రామాలలోని దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేపట్టి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. రాములోరి కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు పలు గ్రామాలలోని భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో దేవాలయానికి చేరుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మానకొండూరులో నిర్వహించిన కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు.